**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189

# మనవార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి:1, సంచిక:110 | volume: 1, Issue:110 | మంగళవారం 18 నవంబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00

## హాంకాంగ్ భారతీయ ప్రొఫెషనల్స్‌తో

# సీఎం రేవంత్ చర్చలు

- తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు ఎఫ్ఐపీ మద్దతు...
- విదేశాల్లోని భారతీయుల భాగస్వామ్యం పెంపుపై చర్చ...
- డిసెంబర్ 8, 9న సమ్మిట్‌కు నేతరి ఆహ్వానం...



హైదరాబాద్ విదేశాల్లోని భారతీయుల భాగస్వామ్యాన్ని తెలంగాణ అభివృద్ధి కార్యక్రమాల్లో పెంచే దిశగా ప్రభుత్వం చర్యలు కొనసాగిస్తోంది. ఈ క్రమంలో హాంకాంగ్‌లోని ఫోరం ఆఫ్ ఇండియన్ ప్రొఫెషనల్స్ అధ్యక్షుడు గౌతమ్ బర్దోలోయి సీఎం రేవంత్ రెడ్డిని కలిసి పలు అంశాలపై చర్చించారు. హాంకాంగ్ మరియు చైనాలో నివసిస్తున్న భారతీయ వృత్తి నిపుణుల అవకాశాలు, వారు తెలంగాణ అభివృద్ధిలో పోషించగల భాగస్వామ్యంపై ఈ సమావేశంలో చర్చ జరిగింది. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ఎఫ్ఐపీ సంస్థ పూర్తిస్థాయి మద్దతు ఇస్తుందని గౌతమ్ బర్దోలోయి ప్రకటించారు. ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాలు, పెట్టుబడి అవకాశాలకు విదేశీ భారతీయ సమాజం నుండి సానుకూల స్పందన వస్తోందని తెలిపారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో హాంకాంగ్ భారతీయ ప్రొఫెషనల్స్ బృందాన్ని ఆతిథ్యంతో స్వాగతించేందుకు ఎదురు చూస్తున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశాలు తెలంగాణను గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ హబ్‌గా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని ప్రభుత్వం భావిస్తోంది.

## సౌదీ బస్సు ప్రమాదంలో మృతుల కుటుంబాలకు టీపీసీసీ చీఫ్ పరామర్శ

హైదరాబాద్ సౌదీ అరేబియాలో జరిగిన దారుణ బస్సు ప్రమాదంలో మృతి చెందిన తెలంగాణ వాసుల కుటుంబాలను టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పరామర్శించారు. అడిక్ మెట్ అచ్యుత్ మార్గ్ ప్రాంతంలో పర్యటించిన ఆయన, కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఏఐసీసీ కార్యదర్శి సంపంత్ కుమార్, నాంపల్లి ఇన్‌ఛార్జ్ ఫిరోజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని కాంగ్రెస్ తరఫున మహేష్ గౌడ్ భరోసా ఇచ్చారు. మృతదేహాల రప్పింపు, ఆర్థిక సహాయం, కుటుంబ సభ్యులకు అవసరమైన మద్దతు అందించే దిశగా కాంగ్రెస్ పార్టీ తరఫున అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ విషాద సమయంలో బాధితులకు ప్రభుత్వం మరియు పార్టీ కలసికట్టుగా సహాయం చేస్తుందని నాయకులు హామీ ఇచ్చారు.

## ఆషియన్ ఆర్చరీ చాంపియన్‌షిప్స్‌లో భారత తూటాలు మెరిశాయి



ఆషియన్ ఆర్చరీ చాంపియన్‌షిప్స్ 2025లో భారత అర్చరీ జట్టు చారిత్రాత్మక విజయాన్ని సాధించింది. మొత్తం 10 పతకాలు, అందులో 6 స్వర్ణాలు సాధించడం దేశ క్రీడా రంగానికి పెద్ద గర్వకారణంగా నిలిచింది. ముఖ్యంగా 18 ఏళ్ల తర్వాత రికర్వ్ మెన్స్ విభాగంలో వచ్చిన స్వర్ణ పతకం ఈ విజయానికి ప్రత్యేక మెరుపు జోడించింది. ఈ అద్భుత ప్రదర్శనపై ప్రధాని నరేంద్ర మోదీ జట్టు సభ్యులను అభినందించారు. తమ అత్యుత్తమ ప్రతిభతో దేశానికి కీర్తి తీసుకువచ్చిన అర్చర్లను ప్రశంసిస్తూ, ఈ విజయం భవిష్యత్తు తరాల యువ అథ్లెట్లను ప్రేరేపిస్తుందని ఆయన పేర్కొన్నారు. వ్యక్తిగత విభాగాల్లో కూడా భారత ఆటగాళు బలమైన ప్రదర్శనలు కనబర్చడం, కంపౌండ్ ఈవెంట్‌లో టైటిల్ డిఫెన్స్ సాధించడం ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. టోర్నమెంట్ మొత్తం భారత అర్చరీ విభాగం అపూర్వమైన జట్టు సమన్వయం, నైపుణ్యం ప్రదర్శించగా, అంతర్జాతీయ వేదికపై దేశ ప్రతిష్ఠను మరింత పెంచింది. క్రీడాభిమానులు, కోచ్‌లు, ఫెడరేషన్ అధికారులు ఈ విజయం భవిష్యత్తులో మరిన్ని గ్లోబల్ మెడల్స్‌కు మార్గం సుగమం చేస్తుందని భావిస్తున్నారు.

## రూ.74 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన




మిర్యాలగూడ నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గంలో రూ.74 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన ఘనంగా జరిగింది. రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి, ఎంఎల్సీ శంకర్ నాయక్ కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. భారీ ర్యాలీలతో స్వాగతించిన కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలకు మంత్రులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన నేతలు, నియోజకవర్గంలోని ప్రతి రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చే దిశగా పనులు ప్రారంభించామని తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, నల్లగొండను మౌలిక సదుపాయాల పరంగా మరింత బలపరిచే కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ కాలంలో కేఎన్ఎం డిగ్రీ కాలేజీని ప్రభుత్వ పరిధిలోకి తీసుకురావడం కాంగ్రెస్ పార్టీ చేసిన ముఖ్యపని అని గుర్తుచేశారు. ప్రాంతీయ విద్యా, మౌలిక వసతుల అభివృద్ధిలో కాంగ్రెస్ పాత్రను నేతలు ప్రస్తావించారు. తెలంగాణలో కాంగ్రెస్ పాలన ఇంకా 15 ఏళ్లు కొనసాగుతుందని, అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

## మరణశిక్షపై మొదటిసారి స్పందించిన షేక్ హసీనా



బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి, అవామీ లీగ్ అధినేత్రి షేక్ హసీనాపై అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ విధించిన మరణశిక్షపై ఆమె తొలిసారిగా ఘాటుగా స్పందించారు. గతేడాది జూలైలో జరిగిన ఆందోళనల సందర్భంగా మానవతా వ్యతిరేక నేరాలకు పాల్పడ్డారనే ఆరోపణలపై ఈ తీర్పు వెలువడగా, హసీనా దీనిని పూర్తిగా పక్షపాతంతో కూడిన, రాజకీయ ప్రేరేపిత కుట్రగా అభివర్ణించారు. మహ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు చేసిన "రిగ్డ్ ట్రిబ్యునల్" ఈ తీర్పు ఇచ్చిందని హసీనా ఆరోపించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నిక కాని ప్రభుత్వం, తనను మరియు అవామీ లీగ్‌ను రాజకీయంగా అంతం చేయాలనే ఉద్దేశంతోనే ఈ కుట్ర పన్నిందని ఆరోపిస్తూ, ఐఏఎన్ఎస్ వెల్లడించిన వివరాలను ఆమె ప్రస్తావించారు.

## పేకాటలో భార్యను తాకట్టుపెట్టి దారుణానికి దిగిన భర్త



బాగ్‌పత్, 17 నవంబర్ ఉత్తరప్రదేశ్‌లోని బాగ్‌పత్ జిల్లాలో భార్య జీవితం నరకయాతనగా మారిపోయిన దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. జూదానికి బానిసైన భర్త, తన భార్యను పేకాటలో తాకట్టుపెట్టి దారుణాలకు ఒడిగట్టినట్లు బాధితురాలు పోలీసుల వద్ద ఫిర్యాదు చేసింది. గత ఏడాది అక్టోబర్‌లో మీరట్ జిల్లా ఖివాయ్ గ్రామానికి చెందిన డానిష్‌ను వివాహం చేసుకున్న ఈ మహిళ, పెళ్లి అనంతరం కుటుంబ సభ్యుల చేతుల్లో తీవ్రమైన హింసను ఎదుర్కొందని వాపోయింది. వివాహం జరిగిన కొద్దికాలానికే భర్త, అత్తమామలు కట్నం పేరుతో హింసకు పాల్పడినట్లు ఆమె తెలిపింది. జూదంలో ఓడిపోయిన తర్వాత తనను ఇతరులతో బెడ్ షేర్ చేయాలని భర్త బలవంతం చేశాడని బాధితురాలు పేర్కొంది. ఈ నేపథ్యంలో ఉమేష్ గుప్తా, మోను, అన్మల్ సహా ఎనిమిది మంది తనపై అత్యాచారం చేసినట్లు ఆమె ఫిర్యాదులో వివరించింది. అంతేకాదు, ఆమె మరిది, వదిన భర్త, మామ అయిన యామీన్ కూడా దాడి చేసి అత్యాచారానికి పాల్పడ్డారని ఆరోపించింది. కట్నం తీసుకురాకపోవడంతో తమ మాట వినాలని, 'సంతోషపెట్టాలని' కుటుంబసభ్యులు ఒత్తిడి పెట్టారంటూ ఆమె తీవ్ర వేదన వ్యక్తం చేసింది. "నేను గర్భవతి అని చెప్పినప్పుడు బలవంతంగా గర్భస్రావం చేశారు. నా కాలు మీద యాసిడ్ పోశారు. నదిలోకి తోసి చంపేందుకు ప్రయత్నించారు. కొందరు స్థానికులు ఉండటంతో నేను ప్రాణాలతో బయటపడ్డాను. ఇప్పుడు కేసు ఉపసంహరించుకోవాలని బెదిరిస్తున్నారు" అని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బాధితురాలిపై జరిగిన హింసాత్మక చర్యలన్నింటినీ విచారించి, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

## ఒక్క పరాజయంతో కుంగిపోకండి- భవిష్యత్తు బీజేపీదే



- ఉపఎన్నిక ఫలితాలపై ఈటల రాజేందర్ స్పందన...
- డివిజన్ పాలిటిక్స్‌తో అధికారం సాధ్యం కాదని వ్యాఖ్య...
- అభివృద్ధి-ఆత్మగౌరవమే బీజేపీ విజయ రహస్యం అని ఈటల అభిప్రాయం...

హైదరాబాద్ ఉపఎన్నిక ఫలితాల నేపథ్యంలో బీజేపీ కార్యకర్తలకు ధైర్యం చెప్పిన పార్టీ సీనియర్ నేత, ఎంపీ ఈటల రాజేందర్, ఒక్క ఓటమి వచ్చినంత మాత్రాన కుంగిపోవాల్సిన అవసరం లేదని అన్నారు. ఉపఎన్నికల్లో అధికార పార్టీ గెలవడం సహజమని, భవిష్యత్తులో బీజేపీ తిరుగులేని శక్తిగా నిలుస్తుందని కార్యకర్తలకు హామీ ఇచ్చారు. డివిజన్ పాలిటిక్స్ ఆధారంగా తెలంగాణలో అధికారం సాధ్యం కాదని, కులం-మతం ఆధారిత రాజకీయాలు శాశ్వతంగా నిలవవని తన వ్యక్తిగత అభిప్రాయాన్ని వెల్లడించారు. దేశవ్యాప్తంగా బీజేపీని ప్రజలు ఎదగనిచ్చిందంటే అభివృద్ధి-సంక్షేమం అందరికీ అందినందువల్లేనని చెప్పారు. తెలంగాణలో గతంలో జరిగిన ఉపఎన్నికల ఉదాహరణలను ప్రస్తావించిన ఈటల,నారాయణఖేడ్, హుజూర్నగర్, పాలేరు, నాగార్జునసాగర్, కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ వంటి చోట్ల అధికార పార్టీ గెలిచిన విషయాన్ని గుర్తుచేశారు. దుబ్బాక, హుజురాబాద్ ఉపఎన్నికల్లో బీజేపీ గెలవడం ధర్మం గెలుపుగా అభివర్ణించారు. "కేసీఆర్ అహంకారం అణచడానికి ప్రజలు దుబ్బాకలో బీజేపీకి నిలబడ్డారు" అని చెప్పారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో అధికార పార్టీ అనేక ప్రలోభాలు పెట్టినా గెలిచిందని, అటువంటి సమయంలో కార్యకర్తలు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదని చెప్పారు. "బీజేపీ గెలిస్తే ఇవీఎంలను మేనేజ్ చేశారని అంటారు. మరి మీరు గెలిస్తే అవే ఇవీఎంలా?" అంటూ విమర్శించారు. బీహార్ ఎన్నికల్లో ముస్లిం జనాభా అధికంగా ఉన్న చోట 25 ఏళ్ల మైథిలీ ఠాగూర్ విజయం, బీజేపీకి అందరి మద్దతు ఉందని నిదర్శనమని ఈటల వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ ఇచ్చిన 'సబ్ కా సాత్ %-% సబ్ కా విశ్వాస్ %-% సబ్ కా వికాస్ - సబ్ కా ప్రయాస్' అనే నినాదమే బీజేపీ సిద్ధాంతమని అన్నారు. ప్రజలకు ఇప్పటి వరకు చేసిన పనులు, ఇక ముందు చేయబోయే కార్యక్రమాలు చెప్తూ నమ్మకం కలిగించడమే నిజమైన రాజకీయమని ఈటల సలహా ఇచ్చారు. "బరిగీసి కొట్లాడే తత్వం లేకపోతే పార్టీ ఎదగదు" అని కార్యకర్తలకు హితవు పలికారు.

## సినిమా పైరసీపై హైదరాబాద్ పోలీసుల ఆపరేషన్

# ప్రశంసనీయం




అమరావతి సినిమా పైరసీ ముఠాపై హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు చేపట్టిన ఆపరేషన్‌ను ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభినందించారు. పైరసీ వల్ల చిత్ర పరిశ్రమకు కలుగుతున్న తీవ్రమైన నష్టాన్ని గుర్తు చేస్తూ, ఇటువంటి ముఠాలు సినిమాలు విడుదలైన రోజునే ఇంటర్నెట్‌లో పెట్టడం నిర్మాతలు, దర్శకులకు పెద్ద దెబ్బ అని పేర్కొన్నారు. పైరసీకి కేంద్రమైన ఐబొమ్మ, బప్పమ్ వెబ్‌సైట్ల నిర్వాహకుడిని అరెస్ట్ చేసి, ఆ ప్లాట్‌ఫారమ్‌లను మూయించివేయడం ముఖ్యమైన ముందడుగు అని పవన్ కల్యాణ్ తెలిపారు. పోలీసులకు సవాలుగా మారిన ఈ ముఠాను ఛేదించడంలో సైబర్ క్రైం బృందం చూపిన నైపుణ్యం ప్రశంసనీయమని అభిప్రాయపడ్డారు. ఇంకా, బెట్టింగ్ మాఫియా, పొంజీ స్కీమ్స్ వంటి ప్రజల ఆర్థిక భద్రతను దెబ్బతీసే వ్యవస్థలపై కూడా వి.సి. సజ్జనార్ తీసుకుంటున్న చర్యలు దేశవ్యాప్తంగా చైతన్యం కలిగిస్తున్నాయని పవన్ కల్యాణ్ వెల్లడించారు. ఈ వ్యవస్థల వల్ల ప్రజలు ఏ విధంగా మోసపోతున్నారో ఆయన స్వయంగా వివరిస్తూ సమాజాన్ని అప్రమత్తం చేస్తున్నారని గుర్తు చేశారు. సినిమా రంగాన్ని రక్షించడంలో ఈ చర్యలు పెద్ద సహాయం చేస్తాయని, ప్రత్యేకంగా తెలుగు చిత్ర పరిశ్రమ మాత్రమే కాకుండా యావత్ భారతీయ సినిమా పరిశ్రమకు ప్రయోజనం చేకూరుతుందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.



# మృతుడి కుటుంబానికి మేఘూరెడ్డి భరోసా

**-5వేలు ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు...**

**పెబ్బేరు.నవంబర్ 17 (మన వార్త ప్రతినిధి)** పెబ్బేరు మండలం రంగాపురం గ్రామానికి చెందిన ఎద్దుల (బొగ్గు)రవి ఆదివారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని గ్రామ కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఇట్టి విషయాన్ని గ్రామ కాంగ్రెస్ నాయకులు సోమవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా మేఘూరెడ్డి భరోసాగా మృతుడి కూతురు,కు రూ. 5వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కావలి బాలస్వామి(చిన్నోడు). సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య, గొల్ల బొంగు చిన్న కిష్టన్న,పిట్ట నాగేంద్రం. గొడుగు పెద్ద ఎల్లస్వామి,దాది రాముడు,యుగంధర్. మండ్ల నరేష్,బొగ్గు దామోదర్,బొగ్గు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు




# ఘనంగా 14వ వార్షికోత్సవ శోభ యాత్ర



**పెబ్బేరు. నవంబర్ 17 (మన వార్త ప్రతినిధి)**పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం 14వ ఆలయ వార్షికోత్సవం పురస్కరించుకొని తెల్లవారుజాము నుంచి అయ్యప్ప స్వామికి అష్టాభిషేకాలతో అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమం అనంతరం ఉత్సవ విగ్రహాన్నితో పట్టణ పురవీధుల గుండా ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు. స్థానిక సుభాష్ చౌరస్తా వద్ద అయ్యప్ప స్వాములు ఎరిమేలిలో రంగులు పూసుకుని పేటైతుళ్ళి ఎలా ఆడుతారొ.... అదేవిధంగా నే స్థానిక సుభాష్ చౌరస్తా వద్ద అయ్యప్ప స్వాములు పేటైతుళ్ళి ఆడి కృష్ణానది వద్ద పంబ (కృష్ణా) ఆరాట్ లో అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహానికి అభిషేకాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి వ్యవస్థాపకులు శ్రీ రాజ్ దేశ్ పాండే గురుస్వామి తో పాటు వారి శిష్య బృందం మరియు పెబ్బేర్ అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# చరిత్ర లో నిలిచిపోయే ప్రదర్శన సభ

**-10లక్షల మందితో శతాబ్ద ఉత్సవ సందేశం...**

**మధిర, నవంబర్17(మనవార్త):**మధిర నియోజకవర్గం బోనకల్లు మండలం డిసెంబరు 26న ఖమ్మంలో జరిగే సిపిఐ శతాబ్ది ఉత్సవ ముగింపు సభకు ఊరూ వాడ కదలి వచ్చి జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు కోరారు. మండలంలోని ముష్టికుంట్ల, ఆళ్లపాడు, మోటమర్రి గ్రామాలల్లో శతాబ్ది ఉత్సవ ముగింపు సభను జయప్రదం చేయాలని కోరుతూ ఇంటింటి ప్రచారం సోమవారం నిర్వహించారు. సిపిఐ వందేళ్ల చరిత్ర అంతా పేదలు, అణగారిన వర్గాల పక్షాన పోరాటాలు చేసిందన్నారు. ఓట్లు, సీట్లు కోసం కాకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేది సిపిఐ మాత్రమేనన్నారు. భారత స్వాతంత్రోద్యమం, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, వేలాది ఎకరాల భూమి పేదలకు పంచడంలో సిపిఐ కీలక పాత్ర పోషిందన్నారు. త్యాగధనుల స్పూర్తితో యువత కమ్యూనిస్టు పార్టీలలో చేరి గౌరవప్రదమైన రాజకీయాలు చేయాలని ఆకాంక్షించారు. నిరుపేదలకు ఇళ్లు, రేషన్ కార్డులు, పింఛన్లు దక్కే వరకు పేదల పక్షాన నిలబడి విరోచిత పోరాటాలు నిర్వహించిన ఘన చరిత్ర సిపిఐ అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కోరారు. శతాబ్ది ఉత్సవ ముగింపు సందర్భంగా ఖమ్మంలో 10 లక్షల మందితో నిర్వహించే సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ సభకు 20 దేశాల పైగా ప్రతినిధులు, జాతీయ, ఆయా రాష్ట్రాల నాయకులు పాల్గొని ప్రసంగించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి బుర్రి నాగేశ్వరరావు, ఆకెన పవన్, వంగాల కృష్ణ, కొంగర భాస్కరరావు, బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, బెజవాడ నరేష్, బుంగ నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఇసుక దందా చేస్తున్న దళారులు




**మధిర, నవంబర్17(మనవార్త):** రాయపట్నం అత్యంత సమీపంలో ఇసుక తవ్వకాలు.. భవిష్యత్ లో బ్రిడ్జ్ మనుగడకే ప్రమాదం..ఇందిరమ్మ ఇండ్ల పేరిట ఇసుక దోపిడీ దళారుల తప్ప ఇందిరమ్మ లబ్ధిదారులు ఎక్కడ కనిపించని పరిస్థితిట్రాక్టర్ ఓనర్లు తప్ప ఎక్కడా కాన రాని ఇండ్ల లబ్ధిదారులుఇసుక కూపన్లకు డి. డి లు తీసే దగ్గర నుండి, అధికారులతో కూపన్లు వ్రాయించి ఇసుక తరలింపు వరకు ఇసుక మాఫియా కనుసన్నలలోనే మండలం మొత్తానికీ రాయపట్నం రేవు నుండే ఇసుక ప్రభుత్వానికి రావలసిన లక్షల రూపాయల ఆదాయం అక్రమార్కులకు, రాయపట్నం గ్రామ పంచాయతీకి కూడా రావలసిన ఆదాయం మాఫీయాకే. కూపను లేకుండానే రేవులోకి ట్రాక్టర్లు, అధికారులు వస్తేనో లేదా పాత్రికేయులు అడిగితేనో అక్కడ ఉన్న సిబ్బంది కూపన్లు అడుగుతున్నారు. మా ఓనర్ దగ్గర ఉన్నాయి కూపన్లు, వస్తున్నాడు, అంటూ దాట వేత సమాధానాలు చెబుతున్న డ్రైవర్లు. రేవులోకి అనుమతి ఇస్తున్న పంచాయతీ సిబ్బంది. గ్రామానికి రావలసిన ఆదాయం, సహజ వనరులు దోచుకు పోతున్నా పట్టించుకునే వారే లేరు అక్రమార్కులకు అండగా రాయ పట్నం మారింది.

## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ జన్మదినోత్సవం సందర్భముగా మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు



**ములుగు నవంబర్17 మన వార్త ప్రతినిధి** ఇటీవల జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో దొరల ఘడిలు బద్దలు కొట్టిన ఎమ్మెల్యేగా ఘన విజయం పొందిన నవీన్ యాదవ్ నవీన్ యాదవ్ ఎమ్మెల్యేగా ఎన్నికైన సందర్భముగా తండ్రి బాటలో నడుస్తూ వారి ఆశయాలను కొనసాగించి, నిండు నూరేళ్ళు ప్రజా సేవ చేయాలని పుష్పగుచ్ఛం అందించి మరొక సారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జూబ్లిహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ జన్మదినోత్సవం సందర్భముగా వారి స్వగృహం నందు మర్యాదపూర్వకంగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు వంగ రవి యాదవ్ కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే నవీన్ యాదవ్ తండ్రి బాటలో నడిచి ప్రజలకు సహాయం చేయాలని, నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుతూ మరొక సారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# అర్జీలు సకాలంలో పరిష్కరించాలి



**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్..**

**-మొత్తం 149 దరఖాస్తుల రాక..**

**రాజన్న సిరిసిల్ల, మన వార్త నవంబర్ 17**ప్రజావాణికి వచ్చే అర్జీలు సకాలంలో పరిష్కరించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో ప్రజల నుంచి ఇంచార్జి కలెక్టర్ సోమవారం దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 149 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ 43, హౌసింగ్ శాఖకు 35, డీఆర్డీఏకు 12, ఎస్డీసీకి 11, విద్య శాఖ, సంక్షేమ అధికారికి 7చొప్పున, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, జిల్లా వైద్యాధికారి, ఉపాధి కల్పన కార్యాలయం, జిల్లా పంచాయతీ అధికారి, నీటి పారుదల శాఖకు నాలుగు చొప్పున, జిల్లా వ్యవసాయ అధికారి కి 3, లీడ్ బ్యాంక్ మేనేజర్, సెస్ కార్యాలయానికి రెండు చొప్పున, డీసీఎస్ఓ, మైనింగ్ శాఖ, మైనార్టీ సంక్షేమ అధికారి, ఈఈ పీఆర్, ఆర్ టీ సీ సిరిసిల్ల, ఎంపీడీఓ కోనరావుపేట, ఎస్పీ కార్యాలయానికి ఒకటి చొప్పున వచ్చాయి. అన్ని దరఖాస్తులు ఆన్లైన్లో పూర్తిగా పరిష్కరించాలని పెండింగ్ పెట్టవద్దని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు బాధ్యులు తప్పనిసరిగా ప్రజావాణికి హాజరుకావాలని స్పష్టం చేశారు. నూతన వైద్యశాలలు, అంగన్వాడిలు, పాఠశాలల భవనాలకు మిషన్ భగీరథ నీటి, విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని, ఆధార్ కార్డ్ తీసుకునేందుకు ఇబ్బంది పడుతున్న విద్యాలయాల విద్యార్థులకు త్వరితగతిన బర్త్ సర్టిఫికెట్ జారీ చేయాలని రెవెన్యూ, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజన్ల నిర్వహణ సంక్షేమ చట్టంపై అవగాహన సదస్సు



**రాజన్న సిరిసిల్ల, మన వార్త నవంబర్ 17**తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజన్ల నిర్వహణ మరియు సంక్షేమ చట్టం, 2007 పైన అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ టి. పర్శరాములు తెలిపారు. సోమవారం తంగళ్లపల్లి మండలంలోని మండేపల్లి గ్రామంలో ప్రభుత్వ వయో వృద్ధుల ఆశ్రమంలో న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి బి.పుష్పలత ఆదేశాలతో సీనియర్ సివిల్ జడ్జి/కార్యదర్శి, డిఎల్ఎస్ఏ శ్రీ. పి.లక్ష్మణాచారి సమన్వయంతో ఈ సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. భారతదేశంలోని తల్లిదండ్రులు మరియు వృద్ధాప్య సిటిజన్ల హక్కులను రక్షించడానికి ఈ చట్టం రూపొందించబడిందని అన్నారు. అనంతరం వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు, బిస్కెట్లు అందచేయడం జరిగింది. ఈ సదస్సులో లోక్ అదాలత్ సభ్యులు/న్యాయవాదులు ఆడెపు వేణు, గుర్రం ఆంజనేయులు మరియు వృద్ధాశ్రమ కో ఆర్డినేటర్ మమత, సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తా...

**-టీయుడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు శంకర్ దయాల్ చారి..**

**చిన్న శంకరం పేట నవంబర్ 17 ( మన వార్త ప్రతినిధి)**జర్నలిస్టుల పక్షాన వారికున్న సమస్యల పట్ల పోరాటం చేసి జర్నలిస్టుల సంక్షేమానికి టీయూడబ్ల్యూజే ఐజేయు యూనియన్ ముందుంటుందని జిల్లా అధ్యక్షుడు శంకర్ దయాల్ చారి పేర్కొన్నారు. సోమవారం చిన్న శంకరంపేట మండల కేంద్రంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరికి అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు మంజూరయ్యేలా కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకపోతే పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా జాయింట్ సెక్రెటరీ ఆంజనేయులు గౌడ్, సీనియర్ జర్నలిస్టులు వెంకన్న బాబు, చంద్రం గౌడ్, కుమ్మరి యాదగిరి,దేవరాజు, రాచర్ల నరేందర్, కృష్ణ గౌడ్, సందీప్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



# ఇండియన్ పబ్లిక్ హెల్త్ స్టాండర్డ్స్ టీం సందర్శన



**రాజన్న సిరిసిల్ల, మన వార్త నవంబర్ 17** ఇండియన్ పబ్లిక్ హెల్త్ స్టాండర్డ్స్ టీం ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి వేములవాడలో పర్యటించారు. పర్యవేక్షణ బృందంలో శ్రీమతి రాధిక మరియు శ్రీకాంత్ లు ఉన్నారు. ఆసుపత్రిలో అందుతున్న సేవలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు,పరికరాలు మరియు పరిశు భ్రత తో పాటు డాక్టర్ల అందుబాటు తదితర వివరాలను సూపరిండెంట్ డా. పెంచలయ్య తో కలిసి ఆసుపత్రి మొత్తం కలియదిరిగి తెలుసుకున్నారు. అందుతున్న సేవలు పరిశుభ్రతను ప్రశంసించారు. ఇందులో వీరితో పాటు డాక్టర్లు సుభాషిణి, తిరుపతి, రవీందర్ మరియు ప్రణతిలు ఇతర నర్సింగ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## హైకేర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలకు క్రీడా సామగ్రి పంపిణీ



**మధిర, నవంబర్17(మనవార్త):**విద్యార్థులను క్రీడలలో ప్రోత్సాహం అందించే లక్ష్యంగా హైకేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మధిర మండల పరిధిలోని పది ప్రభుత్వ పాఠశాలలకు రూ. 60 వేల రూపాయల క్రీడా సామగ్రిని సోమవారం పంపిణీ చేశారు. వాలీబాల్ నెట్స్, వాలీబాల్స్, వాలీబాల్ పోల్స్ ను ఆయా పాఠశాలల పి ఈ టి లకు అందించారు. ఖమ్మం జిల్లా నుండి రాష్ట్రస్థాయికి ఎంపికైన ఖో ఖో జట్టు విద్యార్థులకు క్రీడా దుస్తులను అందజేశారు. సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించడం, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభను వెలికి తీయడమే ఈ పంపిణీ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడా చే యూత అధ్యక్షుడు అయిలూరి వెంకటేశ్వర రెడ్డి, ఎంఇఒ ప్రభాకర్, గూడూరు కోటి రెడ్డి, జంగా కోటి రెడ్డి, హైకేర్ ఆసుపత్రి డాక్టర్ నవీన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీహరి,ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి రామరావు, క్రీడల ఆర్గనైజింగ్ సెక్రటరీ పి డి వై చిన్నీ, శ్యామ్, ప్రమీల,రంజాన్, విజ్జి, హర్షిత, అపర్ణ, నరసింహరావు, చైతన్య, వీర రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంట మార్పిడి పై అవగాహన సదస్సు



**కొడిమ్యాల:నవంబర్ 17 మన వార్త ప్రతినిధి** కొడిమ్యాల పిఏ సిఎస్ సెంటర్లో వరి సాగు చేస్తున్న రైతులతో పామ్ ఆయిల్ పంటపై అవగాహన సదస్సు ఏర్పాటు చేసిన ఉద్యానవన విస్తరణ అధికారి ఎన్.అనిల్ కుమార్ రైతులకు ఆయిల్ ఫామ్ పంట యొక్క ప్రాముఖ్యత, మార్కెటింగ్ తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ కనీసం రెండు ఎకరాలైన ఆయిల్ వైపు మొగ్గు చూపాలని కోరారు.కార్యక్రమంలో పిఏసిఎస్ సీఈవో గంగాధర్ గారు, పామాయిల్ ఫీల్డ్ ఆఫీసర్ లక్ష్మణ్ పెద్ద ఎత్తున ప్యాక్స్ పరిధిలోనున్న రైతులు పాల్గొనడం జరిగింది.

## మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం

**-విద్యార్థులు,మహిళలకు అవగాహన కార్యక్రమం..**

**ఇల్లంతకుంట, నవంబర్ 17 (మన వార్త ప్రతినిధి):**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని సోమవారం రేపాక,సోమరంపేట,వెంకట్రావు పల్లె మరియు అనంతగిరి గ్రామాల్లో పాఠశాలలలో షీ టీమ్ బృందం విద్యార్థులు,మహిళలకు మహిళల రక్షణ మరియు ఫిర్యాదు విధానం గురించి అవగాహన కల్పించింది.కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు విద్యార్థులు,మహిళలకు ఆకతాయిల వలన గానీ,ఇతర విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా షీ టీమ్ లేదా పోలీసులు సంప్రదించవచ్చని,భయపడకుండా,ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు.కళాశాల,పాఠశాలల విద్యార్థినులు ర్యాగింగ్,ఈవ్-టీజింగ్‌లకు గురైనా,మహిళలు పని చేసే ప్రదేశాల్లో వేధింపులకు గురైనా,బాలికలపై లైంగిక వేధింపులు జరిగితే వెంటనే షీ టీమ్ లేదా పోలీస్‌లకు తెలియజేయాలని,అలాగే మహిళలు సామాజిక మాధ్యమాలైన **Facebook,WhatsApp,Instagram** వినియోగంలో జాగ్రత్తలు వహించాలి,వాటిలో ఫొటోలు,వీడియోలు పోస్టు చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఫిర్యాదు కోసం నేరుగా 8712656425 ఫోన్ నంబర్ లేదా డయల్ 100ను ఉపయోగించవచ్చని,ఫిర్యాదు చేసిన సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు ఏఎస్ఐలు వీరయ్య,ప్రమీల్,కానిస్టేబుల్ శ్రీనివాస్,ప్రియాంకలు,పాఠశాలల ఉపాధ్యాయులు,విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ ఇసుక డబ్బులను వేలం వేసిన అధికారులు



**నార్సింగ్ నవంబర్ 17( మన వార్త ప్రతినిధి)**సీజ్ చేసిన ఇసుక వేలం ప్రభుత్వానికి కాసుల వర్షం కురిపించింది. గత శుక్రవారం రెవెన్యూ, పోలీస్ శాఖ సంయుక్తంగా దాడి నిర్వహించి అక్రమంగా నిలువ ఉంచిన ఇసుక డంబులను చేశారు సిజ్ చేసిన ఇసుక డంప్ లను సోమవారం మధ్యాహ్నం బహిరంగ వేలం వేస్తామని తహసీల్దార్ గ్రేస్ బాయి ప్రకటించారు. అంతకు ముందు ఉదయం ఇందిరమ్మ కమిటి సభ్యులు తహశీల్దార్ ను ప్రజావాణి సందర్భంగా కలిసి సీజ్ చేసిన ఇసుక ను కుదిరితే వేలం వేయకుండా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేస్తున్న వారికి ఉచితంగా పంపిణీ చేయాలని, లేదా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఇసుకను అందించాలని వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం తహసీల్దార్ గ్రేస్ బాయి, ఎంపీడీఓ వంగ ప్రీతి రెడ్డి, ఎస్ఐ బీమరి సృజన, ఆర్ ఐ శ్రీధర్, జీపీఓ నాగరాజు, ఈఓ నాగభూషణం, శంఖాపూర్ పంచాయితీ కార్యదర్శి సమక్షం లో వేలం లో పాల్గొనడానికి వచ్చిన వారితో సమ్మతిస్తే సీజ్ చేసిన ఇసుకను ఇందిరమ్మ ఇండ్ల కోసం ఇసుక సరఫరా గురించి చర్చించారు. ప్రత్యామనాయ మార్గమే చూడాలని, ఇక్కడ ఉన్న ఇసుక సరిపోదని, ఒకరికి అంది ఒకరికి అందక పోతే ఇబ్బందులు తలెత్తుతాయని, డంప్ వేలం వేయడమే సరైందని చెప్పారు. అందుకు తహశీల్దార్ ఇసుక డంప్ వేలం వేయగా 13 మంది వేలంలో పాల్గొనగా బొండ్ల రాకేష్ 1.99 లక్షలకు దక్కించుకున్నారు. ఇసుక డంప్ అంత ధర పలకడం పై అందరూ విస్మయం వ్యక్తం చేస్తున్నారు. వేలంలో 1,99 వేల రూపాయలకు దక్కించుకోవడంతో అట్టి రూపాయలను బ్యాంకులో చలాన్ ద్వారా చెల్లించి వెంటనే ఇసుక డంపును తీసుకెళ్లాలని తహసిల్దార్ గ్రేసి బాయ్ సూచించారు, ఎవరైనా అక్రమ ఇసుక తరలించిన నిలువ ఉంచిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం సిడిపిఓ స్వరూప రాణి

**చిన్నశంకరంపేట, నవంబర్ 17(మన వార్త ప్రతినిధి)**బాల్య వివాహాలు 18 సంవత్సరాల కంటే తక్కువ ఉన్న బాలికలకు పెళ్లిళ్లు చేయొద్దని రామాయంపేట సిడిపిఓ స్వరూప రాణి తెలిపారు. చిన్న శంకరంపేట ఎంపీపీ కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆడపిల్లలకు 18 సంవత్సరాలు నిండకముందే వివాహాలు జరిపినచో చట్టరీత్యా చర్యలు ఉంటాయని తెలిపారు. ఒకవేళ బాల్య వివాలు జరిపినచో రెండు సంవత్సరాలు జైలు, ఒక్క లక్ష రూపాయలు జరిమాణ ఉంటుందని తెలిపారు. తల్లిదండ్రులకు, సంరక్షకులకు, పూజారికి జైలు శిక్ష తప్పదని వారు హెచ్చరించారు. బాల్యవివాహాలు జరపడం అంటే పేదరికం, అనేక సమస్యలకు దారితీస్తుందన్నారు. అందుకని ప్రతి ఆడపిల్ల చదువుకోవాలని సూచించారు. చిన్న వయసులో వివాహం జరిపితే, శారీరకంగా అనేక సమస్యలు వస్తాయని వారు తెలియజేశారు. ప్రతి గ్రామంలో తల్లిదండ్రులకు బాల్య వివాహాల పై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నారాయణ గౌడ్, తహసిల్దార్ ప్రభుదాస్, ఎంఈఓ పుష్ప వేణి, ప్లాన్ ఎన్జీవో వెంకటేశ్వర్లు, మంజుల, విజన్ ఎన్జీవో యాదగిరి, న్యాయవాది బాల నరసింహులు, ఎంపీ ఓ గిరిజారని, పీహెచ్ఓ యాదగిరిరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు అంజమ్మ, సంధ్య, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మానవతా విలువలు-సేవా భావం కలిగి ఎదగాలి...

**-ఎంపీడీవో శశికళ విద్యార్థులను మార్గనిర్దేశం చేశారు...**

**ఇల్లంతకుంట,నవంబర్ 17 (మన వార్త ప్రతినిధి)**ఇల్లంతకుంట మండలం వెల్జీపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు 10వేల రెండు వందల విలువ గల..క్రీడా దుస్తులను హరికృష్ణా రెడ్డి వితరణ చేసిన కార్యక్రమంలో,ముఖ్య అతిథిగా ఎంపీడీవో శశికళ పాల్గొని,హరికృష్ణా రెడ్డి ప్రతిభ,విద్యార్థుల సేవా భావాన్ని ప్రశంసించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో శశికళ మాట్లాడుతూ విద్యార్థులకు మానవతా విలువలు,సామాజిక సేవా స్పృహం కలిగి ఉండే వ్యక్తులుగా ఎదగాలని సూచించారు.ఇలాంటి ప్రతిభావంతులు,సేవా భావం కలిగిన ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలి అని అన్నారు.అలాగే,ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచిత యూనిఫార్మ్‌లు,పుస్తకాలు,నోట్ పుస్తకాలు,మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు అందుతాయని,ఈ కారణంగా ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలను చేర్చడం అవసరం ఎందుకని గుర్తు చేశారు.అలాగే,నిష్ణాతులైన ఉపాధ్యాయుల చేత డిజిటల్ పద్ధతిలో విద్యాబోధన జరుగుతుందని వివరించారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.స్వామిరెడ్డి మాట్లాడుతూ,"సేవా భావన కలిగిన ఉపాధ్యాయుడు హరికృష్ణా రెడ్డి మాపాఠశాలలో ఉండటం అదృష్టం.విద్యార్థులు క్రీడా దుస్తులను సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి..అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శేఖర్,అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్ పర్సన్ దేశెట్టి పద్మ శ్రీనివాస్,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణ,అరుణ,అనురాధ,రాజిరెడ్డి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## టి యు డబ్ల్యూ జే ఐజయు యూనియన్ సభ్యత్వం అందజేసిన జిల్లా అధ్యక్షులు



**చేగుంట నవంబర్ 17( మన వార్త ప్రతినిధి)**జర్నలిస్టుల పక్షాన వారికున్న సమస్యల పట్ల పోరాటం చేసి జర్నలిస్టుల సంక్షేమానికి టీయూడబ్ల్యూజే ఐజేయు యూనియన్ ముందుంటుందని, జర్నలిస్టుల సమస్యలు పరిష్కారాన్నికి కృషి చేస్తామని జిల్లా అధ్యక్షుడు శంకర్ దయాల్ చారి పేర్కొన్నారు. సోమవారం చేగుంట మండల కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ప్రెస్ క్లబ్ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శంకర్ దయాల్ చారి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు మంజూరయ్యేలా కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకపోతే పోరాటం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డీజే శ్రీనివాస్ శర్మ, శ్రీధర్, బాలచందర్, రఘురాములు, సురేందర్, సుధాకర్, రఘుపతి, వీరేశం, కౌండిన్య, తదితరులు పాల్గొన్నారు.

## కళకు గౌరవం కళాకారునికి ఉద్యోగం లేదు..



**ఇల్లంతకుంట,నవంబర్ 17 ( మన వార్త ప్రతినిధి )**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని ముస్కానిపేట గ్రామానికి చెందిన కళాకారుడు తునికి తిరుపతిప్రతిభతో రాష్ట్రం,దేశం,విదేశాల్లో పేరు తెచ్చుకున్న వ్యక్తి.నంది అవార్డులు,మెమెంటోలు,డాక్టరేట్,అనేక జాతీయ అంతర్జాతీయ సర్టిఫికెట్లు %ఇంటంతా అవార్డులతో నిండిపోయాయి.కానీ కళాకారుడి వేదన మాత్రం ఒక్కటే తన కుటుంబ జీవనం సాగించేందుకు కావాల్సిన ఉద్యోగం మాత్రం ఇంకా దొరకలేదు.పాటలు,కవితలు రచించడం నుంచి ఏకపాత్రాభినయం,విభిన్న కళా వేషధారణలు వరకూ అనేక రంగాల్లో తిరుపతి ప్రతిభ చూపాడు.తన కళను ప్రదర్శించడానికి అనేక ప్రాంతాలకు వెళ్లి రాష్ట్ర,జాతీయ,అంతర్జాతీయ వేదికలపై ప్రదర్శనలు ఇచ్చి ప్రశంసలు అందుకున్నాడు.అయినా%ౌ%"ప్రపంచం నా కళను మెచ్చింది%ౌ%కానీ నా గ్రామం మాత్రం నాకు ఇవ్వాల్సిన గుర్తింపు,ఆదరణ ఇవ్వలేదు"అని తిరుపతి సోమవారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ.."కుటుంబం నడవాలంటే స్థిరమైన ఉద్యోగం అవసరం.మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నా కళను గుర్తించి,కళారంగంలో లేదా ఇతర ప్రభుత్వ శాఖలో అయినా చిన్నపాటి ఉద్యోగం కల్పిస్తే మా జీవితం సుస్థిరమవుతుంది..అని వినతి పెట్టాడు.ప్రదర్శనల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాలంటే రవాణా,వేషధారణ,ఇతర ఖర్చులకు చాలా భారమని తెలిపాడు.అయితే కొంతమంది మంచి మనసున్న దాతలు ముందుకు వచ్చి ఆర్థికంగా చేయూతనిచ్చారని వారికి కృతజ్ఞతలు తెలిపాడు."ఇక కూడా దాతలు ముందుకు వచ్చి సహాయం చేస్తే నా కళను ఇంకా ఎత్తుకు తీసుకెళ్లగలను.చేసిన ఉపకారం ఎప్పటికీ మరవను..అని అన్నారు.తిరుపతి భార్య మాట్లాడుతూ.."నా భర్త కళ కోసం ఎంత కష్టపడినా జీవనోపాధి మాత్రం కుదరకపోతోంది.మా కుటుంబ భవిష్యత్తు కోసం ఆయనకు ఒక ప్రభుత్వ ఉద్యోగం తప్పనిసరిగా కావాలి.మా ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ ముందుకు వచ్చి మా కుటుంబాన్ని ఆదుకోవాలని మనవి చేస్తున్నాం..అని చెప్పింది.(అనంతరం తునికి తిరుపతి మాట్లాడుతూ..తన సమస్యపై మండల్ అధికారులు,స్థానిక అధికార పార్టీ నేతలు,పెద్దలు అందరూ ఈ విషయాన్ని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లి,ప్రభుత్వ ఉద్యోగం కోసం తప్పకుండా సహాయం చేస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు).

## 19 న రాజన్న సిరిసిల్ల జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు



**-రాజీవ్ నగర్ సిరిసిల్ల మినీ స్టేడియంలో...**

**రాజన్న సిరిసిల్ల,నవంబర్ 17 ( మన వార్త ప్రతినిధి )**
రాజన్న సిరిసిల్ల జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు ఈ నెల 19వ తేదీ ఉదయం 9 గంటలకు స్థానిక రాజీవ్ నగర్ సిరిసిల్ల మినీ స్టేడియంలో నిర్వహించనున్నట్లు జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ మునిరుద్దీన్ తెలిపారు.రాజన్న సిరిసిల్ల జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే..ఈ పోటీలలో అండర్ 11,13,15,17,19 ఉమెన్,మెన్ విభాగాలతో పాటు బాలురు,బాలికలు,పురుషులు,మహిళలు పాల్గొనవచ్చని నిర్వాహకులు తెలిపారు.ఆసక్తి గల క్రీడాకారులు స్టడీ సర్టిఫికేట్,ఆధార్ కార్డు,రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో ఉదయం 9 గంటలకు ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ మునిరుద్దీన్ కి రిపోర్ట్ చేయాలని సూచించారు.ఇందులో ఎంపికైన క్రీడాకారులు ఈనెల 28,29,30 తేదీ హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు.వివరాల కోసం:7382169798 ను సంప్రదించవచ్చని అన్నారు.

## రుక్మాపూర్ లో నష్టపోయిన పంటలను పరిశీలించిన అధికారులు



**చేగుంట నవంబర్ 17( మన వార్త ప్రతినిధి)**చేగుంట మండలం రుక్మాపూర్ గ్రామ రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఒక ప్రైవేటు కంపెనీకి చెందిన విత్తనాలను అభివృద్ధి చేసే క్రమంలో వరి పంట ఆశించినంత దిగుబడి లేదు అని చేసిన ఫిర్యాదు మేరకు జిల్లా వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ మరియు తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు మరియు తెలంగాణ విత్తనాలు అభివృద్ధి సంస్థ తెలంగాణ విత్తన ధ్రువీకరణ సంస్థ ఆధ్వర్యంలో కమిటీగా రూపొందించి ఈ కమిటీ ఆధ్వర్యంలో సంయుక్త క్షేత్ర పరిశీలన చేయడం జరిగింది ఈ గ్రామ శివారులో వివిధ రైతులకు సంబంధించిన వరి పంటను పరిశీలించడం జరిగింది పంట వివిధ దశలో ఆశించిన చీడపీడలు పంట యొక్క పెరుగుదల వరిలో వచ్చే పిలకలు సంఖ్య మరియు పంట యొక్క అభివృద్ధిలో కీలక దశలను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ దేవ్ కుమార్, తెలంగాణ రైతువిజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు కే. రాహుల్ విశ్వకర్మ, డా. ఎ. నిర్మల, సహాయ వ్యవసాయ సంచాలకులు ఆర్. విజయ నిర్మల, మండల వ్యవసాయ అధికారి హరి ప్రసాద్, తెలంగాణ విత్తన మరియు సేంద్రియ ధ్రువీకరణ సంస్థ సహాయ సంచాలకులు ఎం. శివకుమార్, తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ రీజినల్ మేనేజర్ అతుల్ కుమార్ జైన్, వ్యవసాయ అధికారి రాజనారాయణ, వ్యవసాయ టెక్నికల్ అధికారి వందన, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి కమ్యూనిటీ కనెక్ట్ 2025 ఏక్తా మే శక్తి ఉద్యమం యొక్క

# చారిత్రాత్మక ప్రారంభం అపర్ణ సరోవర్ జెనిత్‌లో ఘనంగా




**శేరిలింగంపల్లి (మన వార్త ప్రతినిధి)**అపర్ణ సరోవర్ జెనిత్‌లో ఘనంగా శేరిలింగంపల్లి కమ్యూనిటీ కనెక్ట్ 2025 ఏక్తా మే శక్తి ఉద్యమం యొక్క చారిత్రాత్మక ప్రారంభం. 400 కంటే ఎక్కువ మంది కమ్యూనిటీ సహకారంతో శేరిలింగంపల్లి ఒక మైలురాయిని చూసింది నివాసితులు మరియు నిర్వహణ కమిటీ సభ్యులు70 గేటెడ్ కమ్యూనిటీలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు తొలిసారిగా శేరిలింగంపల్లి కమ్యూనిటీ కోసం అపర్ణ సరోవర్ జెనిత్‌లో కలిసి వచ్చారు కనెక్ట్ ప్రోగ్రామ్ 2025.ప్రబిన్ బర్ధన్,వినీతా సింగ్,అనే ఐదుగురు స్నేహితులు ఈ చొరవను రూపొందించారు.స్నిగ్ధా ద్వివేది,మాణిక్ దత్తా,రాహుల్ అపారమైన అవసరాన్ని గ్రహించారు,రెసిడెన్షియల్ సొసైటీల మధ్య సమన్వయం,సహకారం మరియు జ్ఞానాన్ని పంచుకునే అవకాశం తరచుగా ఇలాంటి సవాళ్లను ఎదుర్కొంటుంది.ప్రబిన్ బర్ధన్(ప్రెసిడెంట్, అపర్ణ సైబర్ కమ్యూన్)ద్వారా హోస్ట్ చేయబడింది వినీతా సింగ్,స్నిగ్ధా ద్వివేది,మాణిక్ దత్తా మరియు రాహుల్ ప్రోగ్రాంకి మద్దతు ఇచ్చారు సామూహిక సమస్య-పరిష్కారం,అత్యుత్తమ మార్పిడి కోసం ఒక ఉమ్మడి వేదికను నిర్మించడం లక్ష్యంగా పెట్టుకుంది అభ్యాసాలు మరియు సంఘాల మధ్య సాంస్కృతిక మరియు క్రీడా సహకారాలు జరిగాయి. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులు గా ఎన్.రాంచందర్ రావు,బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు శేరిలింగంపల్లి కాంటెస్ట్ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్, సామజిక వ్యాపార వేత కిర్తి రెడ్డి,సిరియల్ ఇంటర్ పెర్నియర్ అండ్ క్యాపిటల్ టైటిల్ స్పాన్సర్ సుధాకర్ గాంధీ,తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సదస్సును విజయవంతం చేయాలి




**జమ్మికుంట, నవంబర్ 17( మన వార్త (ప్రతినిధి):**ఈనెల 19 బుధవారం ఇందిరానగర్ లో గల దినేష్ కన్వెన్షన్ హాల్ లో జరగనున్న బీసీల హక్కులు బీసీలకే దక్కాలి, బీసీ రిజర్వేషన్లు ప్రజాస్వామిక హక్కే అనే నినాదంతో మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో జరిగే బిసి సదస్సును హుజురాబాద్ నియోజకవర్గం లోని రాజకీయ పార్టీల కతీతంగా, అన్ని వర్గాల బీసీ లందరూ హాజరై విజయవంతం చేయాలని మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ శనిగరపు తిరుపతయ్య పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని విస్ డం జూనియర్ కళాశాల ఆవరణంలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ శనగరపు తిరుపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ శనిగరపు తిరుపతయ్య, కేడీసీసీ బ్యాంక్ జిల్లా ఉపాధ్యక్షులు పింగిలి రమేష్, సింగిల్ విండో సొసైటీ అధ్యక్షులు పొనగంటి సంపత్, మాజీ సర్పంచ్ లు పొన్నగంటి మల్లయ్య, సురేంద్ర రాజు, కార్మిక సంఘ నాయకులు గుంటి సామ్రాజ్యం, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు ఏ బూసి శ్రీనివాస్ బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని కాని రాజులు మాట్లాడారు. మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ల సాధనకై నిర్వహించతలపెట్టిన భారీ సదస్సును మహిళలు ,యువత, విద్యార్థులు, బీసీ నాయకులు, కార్యకర్తలు, మేధావులు, బీసీ రిజర్వేషన్ కోరుకునే వారందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సదస్సుకు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ,42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన సమితి నాయకులు టి చిరంజీవిలు, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ మురళీ మనోహర్, మానవ హక్కుల వేదిక నాయకులు ఎస్ జీవన్ కుమార్, సామాజిక న్యాయ వేదిక నాయకులు రంగు రాజేశం హాజరు కానున్నారని వారు తెలిపారు. బీసీ వర్గాలకు చెందిన అన్ని కులాల్లోని విద్యార్థులు, యువకులు, నిరుద్యోగులు, మహిళలు, వివిధ రాజకీయ పార్టీల్లో ఉన్న బీసీ నాయకులు కలిసి తమ న్యాయమైన హక్కుల గురించి అధికారంలో ఉన్న, ఎప్పటికైనా అధికారంలోకి రాగల అన్ని పార్టీలను 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసే విధంగా డిమాండ్ చేయాలన్నారు. బీసీలకు విద్యా, ఉద్యోగ, ఉపాధి స్థానిక సంస్థల చట్టసభలలో తమ జనాభా దామాషాలో రిజర్వేషన్లకు, కోర్టులు అడ్డురాని విధంగా ,రాజ్యాంగ సమ్మతంగా చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోనే కాకుండా కేంద్ర సంస్థల్లోనూ ఆ మేరకు రిజర్వేషన్లు పెంచాలన్నారు. ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. బీసీలలో ఏ,బి,సి,డి ,ఈ వర్గీకరణ విద్య, ఉద్యోగ రంగాల్లోనే కాదు రాజకీయ రంగంలో కూడా ఉండాలన్నారు. అన్ని స్థానాలలో, అన్ని వర్గాల మహిళలకు వారి దామాషా ప్రకారం ప్రాతినిధ్యము ఉండాలని వారు డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ నాటికి అన్ని పార్టీలు కలిసి పెంచిన రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ పొనగంటి రాము, టి పి టి ఎల్ ఎ నాయకులు రెహమాన్, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారికి ఆర్థిక సహాయం



**వెంకటాపురం నవంబర్ 17 మనవార్త** ములుగు జిల్లా వెంకటాపురం మండలం వీరభద్రవరం గ్రామానికి చెందిన సొలం అనన్య తండ్రి గత సంవత్సరం క్రితం కోల్పోయి అనాధలైన ముగ్గురి పిల్లలో చిన్న అమ్మాయి సొలం అనన్య ( 12 ) గత సంవత్సరముగా అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద గిరిజన కుటుంబనికి చెందిన చిన్నారికి ఆసుపత్రిలో వైద్య ఖర్చుల నమిత్తం సొలం అనున్య కుటుంబానికి సహాయం చేయాలని విషయం తెలుసుకున్నా గ్రామంలోనీ జాతీయ బిసి సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మంచర్ల నాగేశ్వరరావు,బీసీ సంక్షేమ సంఘం వెంకటాపురం మండల కార్యదర్శి బట్ట నాగేందర్ తమ వంతు సాయంగా 5000 రూపాయలు అందజేసారు.నీరుపేద కుటుంబానికి గ్రామస్తులందరు ఆర్థికపరంగా అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యూత్ సభ్యులు సోలం సుధాకర్,సొలం ఓంపతి,పోడెం సురేష్, మాటూరి వెంకటేష్,సొలం సతీష్,మాటూరి వెంకటేష్, బంద రాము,గగ్గురి రమేష్, బట్ట నారాయణ,దర్రాజు దామోదర్,బట్ట శేఖర్,సొలం చంటి,పూణెం రాజేష్,బట్ట నాగేస్,బట్ట శ్రీనివాసరావు, కొక్కురి రాజు,మంచర్ల నాగరాజు,బట్ట వెంకటేశ్వర్లు, సొలం సతీష్,పుణ్యం లక్ష్మణరావు,బంద రాములు, పొనగంటి కృష్ణారావు, పొనగంటి ప్రసాద్,బట్ట మోహన్ రావు,దర్రాజు గురుమూర్తి,చిదెం బుషుశ్వర్రావు,మడకం నాని,మంచెర్ల నరేష,బట్ట పురుషోత్తం,బంద శ్రీకాంత్, చారి,కొప్పుల ప్రసాద్,మంచర్ల అబ్బరాజు,కుంట సందీప్, బంధ సాంబం,కుంట సంపత్. కొంగురి శాసంత్,కంటం ప్రణయ్,లంజపల్లి చంటిబాబు,గుద్దేటి చరణ్,ఇండ్ల శివకుమార్, గద్దల ధనుంజయ్,కట్టం అభిషేక్,గుద్దేటి అరుణ్, మంచర్ల పురుషోత్తం,మాంచెర్ల రాంబాబు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని అభినందించారు.

## బాలికల వసతి గృహాన్ని ఆకస్మికతనిఖీలు చేసిన తెలంగాణా రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి-కుంజా.సూర్య



**ములుగు నవంబర్17 మన వార్త ప్రతినిధి** ములుగు నియోజకవర్గంలోని,గోవిందరావుపేట మండలంలో,చల్వాయి గ్రామము నందు గల బాలికల వసతిగృహమైన కస్తుర్బాగాంధీ వసతిని ఆకస్మికతనిఖీలు చేపట్టి న రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి-కుంజా.సూర్య .బాలికల వసతి గృహాన్ని సందర్శించిన సూర్య వారికి బోధిస్తున్న విద్యను గూర్చి అడిగారు.భోజనసదుపాయం మరియు ప్రభుత్వం అందజేస్తున్న అదనపు చార్జీలు గానీ,మౌలిక సదుపాయాలు గానీ త్వరితగతిన విద్యార్థినులకు అందజేస్తున్నారా?లేదా? అని హాస్టల్ అధ్యాపకబృందాన్ని అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం అందజేస్తున్న అదనపు చార్జీలను వినియోగించుకుని,ఉన్నత విద్యను అభ్యసించి,శిఖరాలను అధిరోహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగాములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్-నల్లెల.భరత్ కుమార్,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు-మారం.సుమన్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు-మామిడిశెట్టి.కోటి,జిల్లా యూత్ కార్యదర్శి-నేపాల్ రావు,జిల్లా యూత్ కోశాధికారి-ఆకుతోట.అన్వేష్,గోవిందరావుపేట మండల యూత్ అధ్యక్షులు-చింత.క్రాంతి,ములుగు మండల యూత్ ఉపాధ్యక్షులు-కాసర్ల.రాజేందర్,సీనియర్ నాయకులు-అనిల్,జిల్లా యూత్ నాయకులు-అప్పిడి.మహిపాల్ రెడ్డి,మేకల.రాజేష్,నాంపల్లి.సుమన్ మరియు ఆ మండలంలోని సీనియర్ నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నిరుద్యోగమహిళలకు పెద్దఎత్తున ఉద్యోగావకాశాలు కల్పిస్తున్న ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ టాస్క్.సీ.ఓ.ఓ.సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**కల్వకుర్తి నవంబర్ 17 మన వార్తా ప్రతినిధి**సుంకిరెడ్డి సహకారంతో కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటికే దాదాపు 300 మంది వరకు మహిళలకు ఉద్యోగావకాశాల కల్పన ఇటీవల జరిగిన ఇంటర్వ్యూల ప్రక్రియ ద్వారా ఈరోజు మరో 71మంది మహిళలు ఉద్యోగంలో చేరికతుక్కుగూడలోని ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీలో మహిళలు ఉద్యోగాల్లో చేరుతున్న సందర్భంగాకంపెనీనిసందర్శించినఐక్యత ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ సందర్భంగా ఉద్యోగ అవకాశాలు పొందినమహిళకుతనఅభినందలుతెలియజేస్తున్నానని,మహిళలుఉద్యోగాలు చేయడం వలన కుటుంబ ఆర్థిక స్థితి మెరుగై, పిల్లల చదువు,వైద్య,గృహ అవసరాలపై భారం తగ్గుతుంది,ఆత్మవిశ్వాసం పెరిగి, కుటుంబ పరిస్థితులను నిర్ణయించడంలో మహిళలు కీలకపాత్రపోషించగలుగుతున్నారు, సమాజంలోమరింతగౌరవం,గుర్తింపులభిస్తోంది,ఒక మహిళ ఉద్యోగంలో చేరడం అంటే,ఆమె ఒక్కరే కాదు,ఒక కుటుంబం మొత్తానికి గొప్పఆర్థిక భరోసానిస్తున్నట్టుఅనితెలుపుతూఇటీవలవంగూరుమండలంకొండారెడ్డిపల్లి గ్రామంతో పాటు కల్వకుర్తి మరియు ఆమనగల్ మండలాల నుండి 71 మంది మహిళలు ఇంటర్వ్యూల ప్రక్రియ పూర్తి చేసుకుని ఈరోజు ఉద్యోగాలలో చేరారు. అని,ఇప్పటికే 300 మంది వరకు ఉద్యోగాల్లో చేరి విజయవంతంగా ముందుకు వెళ్తున్నారని,ఇంతమంది మహిళలు ఉద్యోగాల్లో చేరి వారి కుటుంబాలకు చేయుతగా నిలుస్తున్నందుకు సంతోషంగా ఉందని,ఇలాంటి కార్యక్రమాలు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో ముందు ముందుఇంకాకొనసాగిస్తామని,మహిళలుఅన్నిరంగాలలోఅభివృద్ధిలోఉండాలనికోరుకుంటున్నామనితెలియజేశారు.ఈకార్యక్రమంలోఐక్యతఫౌండేషన్ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి తో పాటుఎలక్ట్రానిక్ కంపెనీ ప్రతినిధులతో,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శేఖర్,శ్రీపతి,కళ్యాణ్ పాటు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న గ్రామస్తులకు జనని ఫౌండేషన్ ఛైర్మన్ చింతపల్లివెంకటయ్యగౌడ్ ఉన్నంత అండ



**కల్వకుర్తి నవంబర్17మనవార్తప్రతినిది**, మాడుగులమండలంకలకొండగ్రామంలోఅనారోగ్యాలతోబాధపడుతున్న వారి ఇంటికి వెళ్లి పలకరించి వారికి మనోధైర్యం కల్పించిఇలాంటిసహాయసహకారాలుకావాలన్నా నేను మీకు ఉన్నాను అంటూ భరోసా కల్పించి డోకి చంద్రయ్య హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొంది కలకొండ గ్రామానికి రావడంజరిగింది.ఈకార్యక్రమంలో కలకొండ గ్రామ ప్రజలు. బచ్చమోని మల్లేష్ యాదవ్.చింతపల్లి మల్లేష్ గౌడ్. నరసింహ గౌడ్. తాండ మల్లేష్. నాగిళ్ళ మాసయ్య. గోరంట్ల పెద్ద పర్వతాలు. డొంకిసాయిలు. నాయిని నగేష్. గోరంట్ల.వెంకటేష్. నక్కరికంటి యాదయ్య. మేక ల వెంకటయ్య. రామస్వామి. సముద్రాలు దుర్గయ్య. రెడ్డిమోని వెంకటయ్య. డొంకి కృష్ణ. డొంకి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కెప్టెన్ వి లక్ష్మీకాంతరావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ యూత్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు అర్జున్



**జమ్మికుంట/హుజురాబాద్,నవంబర్17( మన వార్త (ప్రతినిధి):**తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ ప్రస్థానానికి కొత్త దిశను చూపించిన నిబద్ధత కలిగిన నాయకుడు, ప్రజాసేవలో నిస్వార్థంగా పనిచేసే మాజీ మంత్రి, మాజీ ఎంపీ కెప్టెన్ వి లక్ష్మీకాంతరావు రాజకీయ భీష్ముడు లాంటివారని, ఆయనకు నేడు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం గర్వంగా ఉందనీ హుజురాబాద్ పట్టణానికి చెందిన తెలంగాణ యూత్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్వి అర్జున్ పేర్కొన్నారు. దేశ సేవలో ఇండియన్ ఆర్మీలో కీలక బాధ్యతలు నిర్వహించి, తరువాత రాజకీయ రంగంలోనూ అదే క్రమశిక్షణ, ధైర్యం, దూరదృష్టితో ముందుకు సాగిన నాయకుడు కెప్టెన్ అని అన్నారు.ఆయన తెలంగాణ ఉద్యమ ప్రారంభ దశలనుంచి కీలక పాత్ర పోషించి, టిఆర్ఎస్ (బిఆర్ఎస్) పార్టీ బలోపేతానికి తన సేవల్ని అంకితం చేశారన్నారు. రాజ్యసభ సభ్యుడిగా ప్రజా సమస్యలను ధైర్యంగా మాట్లాడి, రాష్ట్రాభివృద్ధి పట్ల కట్టుబాటు చూపుతూ ఎన్నో ముఖ్యమైన కార్యక్రమాలు చేపట్టారనీ అర్జున్ గుర్తు చేశారు. విద్యా అభివృద్ధి, సామాజిక సేవ, యువతను ప్రోత్సహించడం, ప్రతి రంగంలో ఆయన చూపిన దిశా నిర్దేశం ఆదర్శప్రాయమైనదన్నారు. అందుకే ఆయన్ని ప్రజలు ప్రేమతో "రాజకీయ బేష్మడు" అని పిలుస్తున్నారనీ ఈ సందర్భంగా, తెలంగాణ యూత్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్ వీ అర్జున్ పేర్కొన్నారు. కెప్టెన్ వి లక్ష్మీకాంతరావును కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. కెప్టెన్ దీర్ఘాయుష్షు, ఆరోగ్యం, మరెన్నో రాజకీయ విజయాలు చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు.

# యన్నం వెంకట్రావు సంతాప సభకు హాజరైన కాంగ్రెస్ నేతలు



**మధిర, నవంబర్17( మన వార్త):**మున్సిపాలిటీ పరిధిలో దిడుగుపాడు గ్రామం కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు యన్నం కోటేశ్వరరావు తండ్రి వెంకట్ రావు దశదినకర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు, రంగస్థల కళాకారులు పుతంబాక శ్రీకృష్ణ ప్రసాద్, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ మదిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్,మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య కిసాన్ సెల్ మండల అధ్యక్షులు దుంప వెంకటేశ్వర రెడ్డి తిరువీధుల రమేష్ ఆళ్ల కృష్ణ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# ఘనంగా కార్తీక సోమవార పూజలు...



**చిన్న శంకరంపేట నవంబర్ 17( మన వార్త (ప్రతినిధి)**చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని స్థానిక సోమేశ్వర దేవాలయంలో కార్తీకమాసం చివరి సోమవారం పురస్కరించుకొని గణపతి పూజ భైరవ స్వామి పూజ నంది పూజతో పాటు స్వామి వారికి అభిషేకం, ఘనంగా నిర్వహించారు, చిన్న శంకరంపేట తో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి పూజలు నిర్వహించారు కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా భక్తులు దీపాలు వెలిగించడం, లక్ష వత్తులు, కోటి వత్తుల వెలిగించడం వంటి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు స్వామివారి ముందు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

# వృద్ధులకు వైద్య పరీక్షలు..




**జమ్మికుంట, నవంబర్ 17( మన వార్త ప్రతినిధి):**అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వరుణ ఆధ్వర్యంలో జమ్మికుంట పాత మున్సిపల్ కార్యాలయంలో వృద్ధుల కొరకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 43 మంది వృద్ధులకు రక్తపోటు,షుగర్ పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వైద్యాధికారి వృద్ధులకు పలు సూచనలు చేశారు. శారీరక మరియు మానసికంగా ఆరోగ్యంగా ఉండాలంటే కొద్దిపాటి వ్యాయామం చేయాలని,దానికి నడక,ధ్యానం ఉదయం పూట ఎండలో ఉండడం వంటివి రోజువారి దినచర్యలో భాగంగా చేసుకుంటే కొన్ని అనారోగ్యాల బారిన పడే అవకాశం తగ్గుతుందని చెప్పారు. బిపి,షుగర్ వ్యాధులకు ప్రభుత్వ మందులనే వాడాలని తద్వారా ఆర్థిక భారం నుంచి తప్పించుకోవచ్చు అని ప్రభుత్వ మందులు సమర్థవంతంగా పనిచేస్తాయని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి డాక్టర్స్ డాక్టర్ చందన,డాక్టర్ మహోన్నత పటేల్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్వైజర్ అరుణ,ఏఎన్ఎంలు మంజుల, కవిత, రజిత,వాణి,రాధా తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ కీ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కొండల్ రెడ్డి



**– తెలంగాణ ముఖ్యమంత్రి సోదరుడు కొండల్ రెడ్డి తో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎలుగంటి మధుసూదన్ రెడ్డి...**

**చేవెళ్ల నియోజకవర్గం నవంబర్ 17:మన వార్త ప్రతినిధి** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించిన నవీన్ యాదవ్ జన్మదిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సోదరుడు అనుముల కొండల్ రెడ్డి తో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన రంగారెడ్డి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి.

## భీమేశ్వర స్వామిని దర్శించిన మణిపూర్ సబ్‌కలెక్టర్ విద్యామారి శ్రీధర్



**వేములవాడ నవంబర్ 17 ( మన వార్త ప్రతినిధి)**రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామిని మణిపూర్ సబ్‌కలెక్టర్ విద్యామారి శ్రీధర్ ఈ రోజు దర్శించారు. ఆలయానికి విచ్చేసిన సందర్భంగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి (ఈవో) ఎల్. రమాదేవి ఆయనకు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికింది. ఈవో రమాదేవి ఆలయ ప్రాశస్త్యం, చరిత్ర, నిత్య కైంకర్యాల విశేషాలను వివరించింది. విద్యామారి శ్రీధర్ తన కుటుంబ సమేతంగా భీమేశ్వర స్వామికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించాడు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించాడు. కార్యక్రమంలో ఏఈఓ గోవిందుల అశోక్ కుమార్, పర్యవేక్షకులు రాజేందర్, శ్రీకాంతాచార్యులు, జూనియర్ అసిస్టెంట్ సింహచారి తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కట్నం వేదింపులు భరించలేక 7 నెలల గర్భిణి ఆత్మహత్య



**జమ్మికుంట, నవంబర్ 17( మన వార్త ప్రతినిధి):**అత్తింటి వేధింపులు భరించలేక 7 నెలల గర్భిణి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఇళ్ళందకుంట మండలంలో సోమవారం చోటు చేసుకుంది. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.వివరాలు ఇలా వున్నాయి. కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన మౌనిక(20) అనే యువతికి, భూపాలపల్లి జిల్లా ఘనపురం మండలం బుద్దారం గ్రామానికి చెందిన మల్లెబోయిన ప్రశాంత్ అనే యువకుడితో డిసెంబర్ 2024 లో వివాహం జరిగింది.వివాహ సమయంలో 8లక్షల కట్నం,బంగారం,2 గుంటల భూమితోపాటు అన్ని లాంచనాలతో ఘనంగా వివాహం చేశారు.భర్త మల్లెబోయినా ప్రశాంత్ మరియు ఆమె అత్తమామలు మల్లెబోయిన నరసమ్మ , సంపత్ లు మోటార్ సైకిల్ పేరుతో అదనపు కట్నం కావాలని శారీరకంగా, మానసికంగా వేధించేవారని,అదనపు కట్నం కోసం ప్రశాంత్ పెట్టే వేధింపులు భరించలేక ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాదని,మృతురాలి తల్లి మంత్రి ఉమ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఇళ్ళందకుంట ఎస్సై తెలిపారు.

## చివరి సోమవారం శివాలయంలో ఉసిరి చెట్టు కింద బోజనాలు..విశేష స్పందన

**జమ్మికుంట, నవంబర్ 17( మన వార్త ప్రతినిధి):**కార్తీక మాసం తెలుగు వారికి ఆధ్యాత్మిక మాసం,శివకేశవులను అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించే మాసం ఈ మాసం అనగానే తులసి పూజ,ఉసిరి కింద దీపం,బోజనాలు గుర్తుకొస్తాయి.పర్యావరణానికి మేలు చేసే వృక్షాలను దేవతా మూర్తులుగా భావించి కొలుస్తారు.అందుకే అత్యంత విశిష్టమైన తులసి తోపాటు ఉసిరికి కూడా కార్తీక మాసంలో ప్రాధాన్యత ఇస్తారు. ఈ మాసంలో ఎంతో పవిత్రమైనదిగా పూజించే ఉసిరి చెట్టు కింద ఒక్క పూటైనా భోజనం చేయాలన్నది సంప్రదాయం. కార్తీకమాసంలో శ్రీ మహావిష్ణువు,లక్ష్మి దేవి ఇద్దరూ కొలువై ఉంటారన్నది పురాణాలు చెబుతున్నాయి. ఉసిరిని భూమాత గా కొలుస్తారు.పట్టణంలోని శివాలయం ( బొమ్మల గుడి)లో అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాలుగా ఉసిరి బోజనాలు భక్తులకు ఏర్పాటు చేస్తున్నారు. ఈ సారికూడ ఉసిరి బోజనాలు ఏర్పాటు చేశారు. ఈ మాసంలో నాలుగు సోమవారాలు రాత్రి నక్షత్రాలు చూసిన తరువాత భైరవునికి అన్నప్రసాదం చేసిన తరువాత భక్తులకు భోజనాలు పెట్టారు.దాతల సహకారంతో వారానికి రెండు వేలకు పైగా భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.చివరి సోమవారం ఏర్పాటు చేసిన ఉసిరి చెట్టు కింద బోజన కార్యక్రమాన్ని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భోజనాలు చేశారు.భక్తులకు భోజన సౌకర్యం అందించిన దాతలకు సేవాసమితి సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.



## జంగారాయి సొసైటీ డైరెక్టర్ సిద్ధిరెడ్డి మృతి.. గ్రామంలో అలుముకున్న విషాదఛాయలు



**చిన్న శంకరంపేట నవంబర్ 17( మన వార్త ప్రతినిధి)**

చిన్న శంకరంపేట మండలం జంగారాయి ప్రాథమిక సహకార పరపతి సంఘం డైరెక్టర్ సిద్దిరెడ్డి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు, సిద్ది రెడ్డి మృతి చెందడంతో గ్రామంలో ఒక్కసారిగా విషాదఛాయలు అమ్ముకున్నాయి గ్రామంలో అందరితో కలిసి మెలిసి ఉంటూ చిన్న పెద్ద తేడా లేకుండా అందరితో కలిసి ఉండే సిద్ది రెడ్డి మృతి చెందాడు అన్న విషయం తెలవడంతో గ్రామంలో ఒక్కసారిగా విషాదఛాయలు అలుముకున్నాయి సిద్దిరెడ్డి మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్, తోపాటు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సత్యనారాయణ, వివిధ పార్టీల నాయకులు, మృతదేహం వద్ద నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు.

## అంగరంగ వైభవంగా ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం



**–ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**–ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసిన విప్...**

**వేములవాడ నవంబర్ 17 (మన వార్త ప్రతినిధి)** వేములవాడ పట్టణానికి చెందిన రామతీర్దపు పద్మ నూతన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకొని నేడు గృహ ప్రవేశం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో నేడు స్వంత ఇంటి కల సాకారం అయ్యిందని తెలిపారు..ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అన్వేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, నాయకులు కనికరపు రాకేష్, పుల్కం రాజు, ఇప్పపుల అజయ్, మైలారం రాము, చిలక రమేష్, ముప్పిడి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం



**–గీవెన్స్ డే కార్యక్రమంలో 28 ఫిర్యాదులు స్వీకరణ:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్...**

**రాజన్న సిరిసిల్ల, మన వార్త నవంబర్ 17** ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే ఐపీఎస్. తెలిపారు.సోమవారం నాడు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 28 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# దొంగ అరెస్ట్ రిమాండ్...




**–నిందుతుని వద్ద 20,150/- రూపాయలు స్వాధీనం...**

**రాజన్న సిరిసిల్ల, మన వార్త నవంబర్ 17** రాజన్న సిరిసిల్ల పట్టణ లోని వృద్ధురాలు మెడలో నుంచి తాడు అపహరణ చేసిన వ్యక్తి అరెస్టు ఈ సందర్బంగా సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ కృష్ణ మాట్లాడుతు. సిరిసిల్ల పట్టణ పరిధిలోని మెహర్ నగర్ కి చెందిన గాదె రాణి అనే వృద్ధురాలు ఇంటిలో ఒక్కతే తలుపులు దగ్గర పెట్టుకొని పడుకొని ఉండగా సిరిసిల్ల పట్టణం శాంతి నగర్ కి చెందిన మెరుగు భాస్కర్ అనే వ్యక్తి తేదీ15 శనివారం నాడు మధ్యాహన సమయంలో తలుపులు తీసుకిని లోనికి వచ్చి గాదె రాణి మెడలోని బంగారు పుస్తెల దొంగలించె ప్రయత్నంలో రాణి పుస్తేల తాడుని గట్టిగా పట్టుకొనగా దొంగ చేతికి పూస్తే, రెండు గుండ్లు రాగా వాటిని పట్టుకొని దొంగ పారిపోగా,రాణి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తులో బాగంగా రెండు బృందాలు ఏర్పాటు చేసి సీసీ కెమెరాల ఆధారంభాస్కర్ ని తన ఇంటి వద్ద అరెస్ట్ చేసి విచారించగా భాస్కర్ నేరం ఒప్పుకొనగా దొంగిలించిన సొత్తు అమ్మకొని వచ్చిన డబ్బులు జల్సాలకు వాడుకోగా మిగిలిన డబ్బులు సీజ్ చేసి సోమవారం నాడు రిమాండ్ కి.తరలించినట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు.

## వేములవాడ ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...



**వేములవాడ నవంబర్ 17 ( మన వార్త ప్రతినిధి )**వేములవాడ మున్సిపల్ పరిధిలోని 8 వార్డులో సీసీ రోడ్లు డ్రైనేజీ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని సోమవారం కాంగ్రెస్ నేతలు పని జరుగుతున్న పనులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగారం వెంకటస్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపూ రాకేష్ మాట్లాడుతూ సుమారు రూపాయలు 13 లక్షల నిధులతో సిసి రోడ్డు, డ్రైనేజీ పనులు చేస్తున్నట్లు తెలిపారు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవతో పనులు చేయడం జరుగుతుందని తెలియజేశారు. వేములవాడ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పనులకు తీసుకెళ్లడం జరుగుతుందని వారన్నారు.. వేములవాడను వెన్నెల వాడగా తీర్చిదిద్దడం జరుగుతుందని వేములవాడలో అన్ని వార్డులలో సిసి రోడ్లు డ్రైనేజీ పనులుకు నిధులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వెచ్చించడం జరిగిందని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కూరగాయల కొమరయ్య నాయకులు తోట రాజు, వనపర్తి శంకర్, ఫిరోజ్, రాజు తదితరులు ఉన్నారు.

## మూర్ఛ వ్యాధిని పూర్తిగా నియంత్రణలో ఉంచవచ్చు



**జమ్మికుంట, నవంబర్ 17( మన వార్త ప్రతినిధి):**మూర్ఛ వ్యాధిని పూర్తిగా నియంత్రణలో ఉంచవచ్చని నరాల వైద్య నిపుణులు డాక్టర్ డాక్టర్ కందికొండ రాజేందర్ తెలిపారు.వరల్డ్ ఎపిలెప్సి డే సందర్భంగా అమృత న్యూరో ఆసుపత్రి డాక్టర్ కందికొండ రాజేందర్ ప్రజలకు వ్యాధి పట్ల అవగాహన కల్పించారు.మూర్ఛ వ్యాధి అన్ని వయసుల వారికీ రావొచ్చని, ఈ వ్యాధికి పలు రకాల కారణాలు ఉంటాయని చెప్పారు.చిన్నపిల్లల్లో అధిక జ్వరం, మెదడులో నిర్మాణ సంబంధిత సమస్యలు లేదా జన్యుపరమైన కారణాలు వల్ల ఫిట్స్ రావచ్చని, పెద్దవారిలో షుగర్ తక్కువ అవ్వడం, అధికంగా మద్యం సేవించడం, ప్రమాదాలలో మెదడు గాయాలు వంటి సమస్యలు సీజర్స్‌కు దారితీస్తాయని తెలిపారు.మూర్ఛ వ్యాధి గురించి సమాజంలో ఇంకా చాలా అపోహలు ఉన్నాయి. ఒక్కసారి వస్తే తగ్గదు,మందులు పనిచేయవు,సైడ్ ఎఫెక్ట్స్ ఎక్కువ వంటి అభిప్రాయాలు నిజం కావు. అవన్ని కేవలం అపోహలు మాత్రమే అని తెలిపారు.నేటి ఆధునిక వైద్యశాస్త్రంలో మూర్ఛ వ్యాధికి చాలా సమర్ధవంతమైన మందులు లభ్యమవుతున్నాయి. వీటి సైడ్ ఎఫెక్ట్స్ కూడా అతి తక్కువ. డాక్టర్‌ను సంప్రదించి కారణాన్ని నిర్ధారించుకొని సరైన చికిత్సను ప్రారంభిస్తే, చాలా మంది రోగులు పూర్తిగా నియంత్రణలో సాధారణ జీవితం గడుపుతున్నారని తెలిపారు.ప్రత్యేకంగా పెళ్లి వయసులో ఉన్న యువతులు ఈ వ్యాధి కారణంగా సమాజంలో అనవసర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. కానీ సరైన వైద్యచికిత్స తీసుకుంటే, వీరు కూడా అందరి లాగానే ఆరోగ్యంగా, సంతోషంగా జీవించవచ్చు. పెళ్లి, గర్భధారణ, కుటుంబ జీవిత%శీ% అన్నీ డాక్టర్ సూచించిన చికిత్సతో సులభంగానే కొనసాగించవచ్చన్నారు. మూర్ఛ వ్యాధి పై ఉన్న అపోహలను వదిలేసి, న్యూరాలజిస్ట్‌ను సంప్రదించడం అత్యంత ముఖ్యం. అన్ని వయసులవారు సరైన మందులు, నియమాలు పాటిస్తూ ఈ వ్యాధిని పూర్తిగా నియంత్రణలో ఉంచవచ్చని తెలిపారు.మూర్ఛ వ్యాధి పట్ల వదంతులు,అపోహలు నమ్మవద్దని సూచించారు.

## అప్పుల బాధ తో పారిశుద్ధ కార్మికుడు ఆత్మహత్య...



**చేగుంట నవంబర్ 17(మన వార్త ప్రతినిధి)**అప్పుల బాధ తాళలేక పారిశుద్ధ కార్మికుడు పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చేగుంట మండలంలోని పెద్ద శివనూర్ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం .. గ్రామానికి చెందిన పారిశుద్ధ కార్మికుడు మాదారం ఎల్లం (45) వ్యవసాయం చేసుకుంటూ పారిశుద్ధ కార్మికుడిగా పనిచేస్తూ జీవిస్తున్నాడు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో ఎల్లం చెయ్యి విరిగిపోయింది. ప్రైవేట్ ఫైనాన్స్ లో ఇంటి కోసం చేసిన అప్పులు తీర్చే మార్గం లేక మనస్థాపం చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య సుజాత, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. భార్య సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

## అత్యంత వైభవంగా లక్ష దీపోత్సవం..

**జమ్మికుంట, నవంబర్ 17( మన వార్త ప్రతినిధి):**
కార్తీక మాసాన్ని పురస్కరించుకొని జమ్మికుంట పట్టణంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం(బొమ్మల గుడి)ఆవరణలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో లక్ష దీపోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. హిందూ ధర్మ ప్రచారకులు సామిత్రి లక్ష్మణ చార్యులు శివుని విగ్రహానికి హారతి ఇచ్చి లక్ష దీపోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు.అత్యంత ఆధ్యాత్మిక భావనతో భక్తులు, మంవిాళలు ప్మైాందవ దీఎాలం వెలిగించారు. అనంతరం ప్రవచనాలు వినిపించారు.మన సంస్కృతి సాంప్రదాయాలకు చాలా విశిష్టత ఉందన్నారు. మన పూర్వీకులు అనేక అనుభవాలతో అనుసరించిన ఆచార,సంప్రదాయాలతో ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, ఆధ్యాత్మిక భావన భగవంతుని చేరే మార్గదర్శనంగా ఉన్నాయన్నారు. ఒక దీపం వెలిగిస్తే సర్వపాపాలు తొలగిపోతాయని వ్యాసమహర్షి చెప్పినట్లు తెలిపారు. కార్తీక మాసంలో హరిహరులు ఇరువురుని పూజిస్తామని చెప్పారు. దేవాలయం లో కాకుండా ఏదైనా పవిత్ర ఆవరణలో దీపం వెలిగించడం ద్వారా అనేక పుణ్య ఫలాలు దక్కుతాయని తెలిపారు. అనంతరం పురోహితుడు మండలేముల దుర్గాప్రసాద్ వర్మ వేద పండితులు శివునికి అభిషేకం చేశారు. శివరామకృష్ణ భజన మండలి, డాన్స్ అకాడమీల చే కూచిపూడి నాట్యం, చెక్కభజన వివిధ సాంస్కృతి కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి జమ్మికుంట కార్యక్రమం కన్వీనర్ బచ్చు శివకుమార్, సమితి సభ్యులు,పలువురు నాయకులు,వైద్యులు,ప్రజలు పాల్గొన్నారు.





## రాజన్న ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### -వేములవాడ చేరుకున్న హైడ్రాలిక్ రిగ్ ( ఫైల్స్ మిషన్)...



**వేములవాడ నవంబర్ 17 ( మన వార్త ప్రతినిధి )** వేములవాడలోని శ్రీ భీమేశ్వర స్వామి ఆలయాన్ని కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.భీమేశ్వర సదన్ ఆవరణలో జరుగుతున్న శ్రీ సామవేదం షణ్ముఖ శర్మ ప్రవచన కార్యక్రమానికి విప్ హాజరయ్యారు. అనంతరం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న విస్తరణ అభివృద్ధి పనులను సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆలయ అధికారాలతో కలసి పరిశీలించారు.. ఆలయంలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన క్యూలైన్లు, బ్యారికేడ్లు, ఆలయ ప్రాంగణం,కల్యాణ కట్టలను పరిశీలించి కళ్యాణ కట్ట నిర్మాణం పై విప్ అధికారులకు పలు సూచనలు చేశారు.వేములవాడ చేరుకున్న హైడ్రాలిక్ రిగ్ ( ఫైల్స్ మిషన్)రాజన్న ఆలయ విస్తరణలో భాగంగా పనులు శరవేగంగా జరుగుతున్నాయి.గత సంవత్సరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాజన్న ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది.. ప్రస్తుతం 150 కోట్లతో ఆలయ విస్తరణ పనులు జరుగుతున్నాయి. ఆలయ విస్తరణ మరియు అభివృద్ధి పనులలో భాగంగా గుడి చెరువు ఆవరణను పరిశీలించి, ఫైల్ ఫౌండేషన్ వేయడానికి అవసరమైన హైడ్రాలిక్ రిగ్ (ఫైలింగ్ రిగ్) చెన్నై నుండి వేములవాడకి వచ్చిన విషయం తెలుసుకుని, ప్రభుత్వ విప్ దానిని పరిశీలించి సంబంధిత అధికారులను త్వరగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.వారి వెంట పట్టణ సీఐ. వీర ప్రసాద్ ఆలయ ఈవో రమాదేవి,ఈఈ రాజేష్, డీఈ రఘునందన్, ఏఈఓ బ్రహ్మనగర్ శ్రీనివాస్, అశోక్ మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల పెరుగుదల – దేశం ముందున్న కనబడని ముప్పు



- ప్రతిరోజూ ప్రజల ప్రాణాలు కోల్పోతున్న భయానక వాస్తవం...
- అజాగ్రత్త డ్రైవింగ్, వేగం, మద్యం కారణాలు మారినా బాధ ఒకటే...
- అవగాహన పెంపు, కఠిన చర్యలు, మౌలిక వసతుల మెరుగుదల అత్యవసరం...

(డెస్క్ దేశంలో రోజు రోజుకీ రోడ్డు ప్రమాదాలు ఆందోళనకర స్థాయికి చేరుకుంటున్నాయి. అధికారిక గణాంకాలు ఒక్కో రోజు సగటున వందలాది ప్రమాదాలు జరుగుతున్నాయని చెబుతున్నాయి. ఇవి కేవలం సంఖ్యలు కాదుబీ ప్రతి సంఖ్య వెనుక ఒక కుటుంబం, ఒక జీవిత కథ ఉంది. ఈ ప్రమాదాలు సమాజం మొత్తాన్ని కలవరపరుస్తున్నాయి. రోడ్డుపై ఒక్క నిర్ణయం, ఒక్క చిన్న పొరపాటు భవిష్యత్తును మార్చేంత శక్తి కలిగివుంది. అందుకే రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన అవసరం అత్యంత పెరిగింది.రోడ్ల సంఖ్య పెరిగినా, వాహనాలు అభివృద్ధి చెందినా, ప్రజల జీవనశైలి మారినా అజాగ్రత్త డ్రైవింగ్ మాత్రం తగ్గలేదు. ముఖ్యంగా వేగం పెంచడం, ఓవర్‌టేక్ చేయడం, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను పట్టించుకోకపోవడం వల్ల ప్రమాదాలు వేగంగా పెరుగుతున్నాయి. చాలా మంది వాహనదారులు రోడ్డు నియమాలు పాటించకపోవడం వల్ల చిన్న తప్పిదం కూడా పెద్ద ప్రమాదంగా మారుతోంది. రోడ్డుపై ప్రతి క్షణం ప్రమాదంతో నిండినదే. అందుకే రోడ్డు నియమాలు పాటించడం ప్రాణ భద్రతకు ప్రాథమికం.మద్యం సేవించి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరం. జరిగిన ప్రమాదాలపై నిర్వహించిన అనేక పరిశోధనల్లో మద్యం ప్రభావం ఒక ముఖ్య కారణమని స్పష్టమవుతోంది. మద్యం తీసుకున్న వ్యక్తి నిర్ణయ సామర్థ్యం తగ్గిపోతుంది, దృష్టి కేంద్రీకరణ లోపిస్తుంది, ప్రతిస్పందన వేగం పడిపోతుంది. ఇటువంటి పరిస్థితుల్లో వాహనం నడపడం అంటే తన ప్రాణమే కాకుండా మరొకరి ప్రాణాలను పణంగా పెట్టినట్టే. కఠిన శిక్షలు ఉన్నప్పటికీ ఈ అలవాటు తగ్గకపోవడం ఆందోళనకరం.రోడ్ మౌలిక వసతులు కూడా ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. గుంతలు, విరిగిన రోడ్లు, సరైన లైటింగ్ లేకపోవడం, ట్రాఫిక్ సిగ్నల్స్ పనిచేయకపోవడం చాలా చోట్ల ఇవన్నీ కనిపిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంటుంది. రాత్రివేళలో లైట్లు లేని రోడ్లు డ్రైవర్లకు పెద్ద ముప్పుగా మారుతున్నాయి. రోడ్ల నాణ్యత సమయానుకూలంగా మెరుగుపడకపోతే ప్రమాదాలపై తీసుకునే చర్యలలో ఉన్న లోటు కొనసాగుతూనే ఉంటుంది. టూవీలర్ రైడర్లలో హెల్మెట్ వాడకం అత్యంత తక్కువగా ఉన్న ప్రాంతాలు ఇప్పటికీ ఉన్నాయి. హెల్మెట్ లేకుండా వాహనం నడపడం అంటే ప్రమాదానికి ఆహ్వానం పలకడమే. ప్రమాదంలో అత్యధిక మరణాలు తలపై గాయాల కారణంగా జరుగుతున్నాయి. ఒక్క హెల్మెట్ వాడకం వందలాది ప్రాణాలను కాపాడగలదు. ఇదే పరిస్థితి ఫోర్ వీలర్‌లలో సీటుబెల్ట్ విషయంలో కూడా ఉంది. ప్రతి ప్రయాణం చిన్నదైనా, దగ్గరిదైనా సీటుబెల్ట్ వేసుకోవడం ప్రాణ రక్షణకు మొదటి అడుగు.పాదచారులు కూడా రోడ్డు ప్రమాదాలకు ప్రధానంగా గురవుతున్నారు. పాదచారుల కోసం సరైన ఫుట్‌పాత్‌లు లేని ప్రాంతాలు ఎక్కువ. సిగ్నల్స్‌ను పట్టించుకోకపోవడం, తప్పుగా రోడ్డు దాటడం, వాహనాలు పాదచారి మార్గాలను ఆక్రమించడం ఇవి ప్రమాదాలకు దారితీస్తున్నాయి. చిన్నపిల్లలు, వృద్ధులు ప్రత్యేకంగా ప్రమాదానికి గురయ్యే వర్గం. పాదచారుల భద్రత కోసం ప్రత్యేక చర్యలు తక్షణం అవసరం.వాహనం నడుపుతూ మొబైల్ ఉపయోగించడం కూడా ప్రమాదాల పెరుగుదలకు పెద్ద కారణం. డ్రైవింగ్ సమయంలో ఒక్క సెకనైనా దృష్టి మరలడం ప్రమాదాన్ని తప్పదు. మొబైల్ ఫోన్ చూస్తూ, వాయిస్ మెసేజ్‌లు పంపుతూ, కాల్స్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేసే అలవాటు రోజురోజుకీ పెరుగుతోంది. ఇది నగరాల్లోనే కాదు, హైవేల్లో కూడా పెద్ద సమస్యగా మారింది.హైవేలపై ట్రక్కులు, బస్సులు, భారీ వాహనాల నిర్లక్ష్య డ్రైవింగ్ ప్రమాదాల తీవ్రతను పెంచుతున్నాయి. ఎక్కువ సేపు ప్రయాణం చేస్తూ అలసట, నిద్రమత్తు వచ్చి ప్రమాదాలకు కారణమవుతోంది. భారీ వాహనాల రిపేర్లు సరిగా చేయకపోవడం, బ్రేక్‌లలో లోపాలు, ఓవర్‌లోడింగ్ ఇవి కూడా ప్రధాన కారణాలు. ప్రభుత్వ నివేదికలు ఈ అంశాలను తరచూ ప్రస్తావిస్తున్నాయి.అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నా, వాటి ప్రభావం ప్రజల ప్రవర్తనలో కనిపించటానికి సమయం పడుతోంది. వారంలో ఒక రోజు రోడ్డు భద్రతపై ప్రత్యేక ప్రచారాలు, స్కూళ్లలో అవగాహన తరగతులు, డ్రైవింగ్ స్కూళ్లలో తప్పనిసరి శిక్షణ, పోలీసుల కఠిన అమలు ఇవి అన్నీ కలిసొస్తేనే పరిస్థితి మెరుగుపడుతుంది. ప్రభుత్వం, సమాజం, పౌరుల సమిష్టి కృషి అవసరం.ప్రతీ కుటుంబం రోడ్డు ప్రమాదం వల్ల బాధను అనుభవించే అవకాశం ఉంది.



ఈ ప్రమాదాలను తగ్గించడానికి ఒక్కొక్కరమూ బాధ్యతతో నడుచుకోవాలి. వేగం తగ్గించడం, రోడ్డు నియమాలు పాటించడం, భద్రతా పరికరాలు తప్పనిసరిగా వాడటం, మద్యం సేవించినప్పుడు వాహనం నడపకపోవడం ఇవన్నీ ప్రాణాలను కాపాడే సరళమైన మార్గాలు. ప్రాణాలు విలువైనవి, ఒక తప్పు నిర్ణయం జీవితాన్ని మార్చగలదు. రోడ్డు భద్రత ఒక నియమం కాదు, మనందరి బాధ్యత

# టెస్ట్ క్రికెట్‌ను భవిష్యత్‌ను నాశనం చేస్తున్నరు...





## -మండిపడ్డ మాజీ ఆఫ్ స్పిన్నర్ హర్భజన్ సింగ్...

ముంబై, కోల్‌కతా వేదికగా దక్షిణాఫ్రికాతో తొలి టెస్టులో టీమిండియా ఘోర పరాజయం పాలైంది. 124 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించలేక కుప్పకూలింది. దక్షిణాఫ్రికా దాదాపు 15 సంవత్సరాల తర్వాత తొలిసారిగా భారత్‌లో టెస్టులో విజయం సాధించింది. అయితే, ఈడెన్ గార్డెన్ పిచ్‌ను స్పిన్ అనుకూలంగా తయారు చేయించి.. ఈ మ్యాచ్‌లో విజయం సాధించాలన్న టీమిండియా వ్యూహం బెడిసికొట్టింది. ప్రత్యర్థిని స్పిన్ ఉచ్చులోకి దించి విజయం సాధించాలని భావించగా.. టీమిండియా బ్యాటర్లు దక్షిణాఫ్రికా స్పిన్ బౌలర్లను ఎదుర్కోలేక వరుసగా పెవిలియన్‌కు క్యూ కట్టారు. మ్యాచ్ తర్వాత టీమిండియా స్పిన్ వ్యూహాన్ని గంభీర్ సమర్థించుకున్నాడు. స్పిన్ అనుకూల పిచ్‌ను తయారు చేయాలని చెప్పినట్లుగా హెడ్‌కోచ్ స్పష్టం చేశారు. టీమిండియా వ్యూహంపై పలువురు మాజీలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే మాజీ హాఫ్ స్పిన్నర్ హర్భజన్ సైతం ఘాటుగా స్పందిస్తూ.. ఇది 'టెస్ట్ క్రికెట్ విధ్వంసం'గా అభివర్ణించాడు. ఈ పరిస్థితులు ప్లేయర్స్ అభివృద్ధికి ఆటంకంగా మారుతాయని చెప్పాడు. 'వారు టెస్ట్ క్రికెట్‌ను పూర్తిగా నాశనం చేశారు. టెస్ట్ క్రికెట్‌కు హృదయపూర్వక నివాళి' అంటూ తన యూట్యూబ్ ఛానెల్‌లో ఘాటు వ్యాఖ్యలు చేశాడు. 'వారు స్పిన్‌కు అనుకూల పిచ్‌లు తయారు చేస్తూ టెస్ట్ క్రికెట్‌ని పూర్తిగా నాశనం చేస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా ఇలాంటి పిచ్‌లు తయారు చేస్తున్నారు. కానీ, దీనిగురించి ఎవరూ మాట్లాడరు. ఎందుకంటే ఇన్నాళ్లు బాగానే ఉందని, జట్టు గెలిచినప్పుడు ప్రతీది బాగానే కనిపిస్తుంది. ఎవరో వికెట్లు తీయడంతో జట్టు గెలిచింది. వికెట్లు పడగొట్టినవారంతా గొప్ప క్రికెటర్లుగా మారారు. ప్రతి ఒక్కరూ ప్రతీది బాగా జరుతుందని భావిస్తారు. ఈ ధోరణి ఇప్పుడే ప్రారంభం కాలేదు. ఇది సంవత్సరాలుగా కొనసాగుతోంది. ఇది తప్పుడు మార్గమని భావిస్తున్నాను. ఈ సమస్యను పరిష్కరించాల్సిన సమయం ఆసన్నమైంది. ఎందుకంటే అలాంటి పిచ్‌లు ఆటగాళ్ల అభివృద్ధికి దోహదపడవు. క్రీజును వదిలి ముందుకురావడం లేదు. మీరు మిల్లుకు కట్టిన ఎద్దులా తిరుగుతున్నారు. ఇలాంటి పిచ్‌లు మిమ్మల్ని ఎక్కడికి తీసుకెళ్తాయో ఆలోచించాల్సిన సమయం ఇది. ఇక్కడ మీ బ్యాట్స్‌మెన్ పరుగులు ఎలా స్కోర్ చేయాలో తెలియదు. వారు ఎలా బ్యాటింగ్ చేయాలో తెలియనట్లు కనిపిస్తున్నారు. మ్యాచ్‌లో ప్రత్యర్థి బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేయడంతో బ్యాటర్లు అవుట్ కాలేదు. పిచ్ బౌలింగ్‌కు అనుకూలించడంతో అవుట్ అయ్యారు. పరిస్థితులు పూర్తిగా బౌలింగ్‌కే అనుకూలిస్తే సమర్థుడైన బౌలర్, బ్యాట్స్‌మెన్ల మధ్య తేడా ఏంటీ? టెస్ట్ క్రికెట్‌ను చూస్తే బాధగా ఉంది. మనం ఇలా ఎందుకు చేస్తున్నామో నాకు తెలియదు' అంటూ హర్భజన్ వ్యాఖ్యానించాడు. ఇదిలా ఉండగా.. భారత్-దక్షిణాఫ్రికా మధ్య ఈ నెల 22 నుంచి రెండో టెస్ట్ ప్రారంభం కానున్నది.

# జనవరి 7 నుంచి నాలుగో సీజన్..




ముంబై, మహిళల క్రికెట్‌ను కొత్త పుంతలు తొక్కించిన మహిళల ప్రీమియర్ లీగ్ మరో ఎడిషన్‌కు సిద్ధమవుతోంది. మూడు సీజన్లుగా అభిమానులను స్టేడియాలకు రప్పించిన ఈ మెగా టోర్నీ నాలుగో సీజన్ జనవరిలోనే ప్రారంభం కానుంది. ఐదు ఫ్రాంచైజీలు రీటెన్షన్ జాబితాను సమర్పించడంతో వేలానికి సన్నాహకాలు చేస్తున్న నిర్వాహకులు.. టోర్నీ తేదీలను కూడా ఖరారు చేసే పనిలో ఉన్నారు. క్రిక్‌బజ్ కథనం ప్రకారం జనవరి 7 నుంచి ఫిబ్రవరి 3 వరకూ నాలుగో సీజన్ జరుగనుందని సమాచారం. వచ్చే ఏడాది భారత్, శ్రీలంక సంయుకంగా పురుషుల టీ20 వరల్డ్‌కప్ పోటీలకు ఆతిథ్యమిస్తున్నాయి. ఫిబ్రవరి మొదటి వారంలోనే ప్రపంచకప్ జరుగనున్న నేపథ్యంలో డబ్ల్యూపీఎల్ షెడ్యూల్‌ను ముందుకు జరిపారు నిర్వాహకులు. అందుకే.. ఫిబ్రవరిలో ప్రారంభం కావాల్సిన టోర్నీ ఈసారి జనవరిలోనే షురూ కానుంది. అంతేకాదు మూడో సీజన్ మాదిరిగా కాకుండా డబ్ల్యూపీఎల్ నాలుగో సీజన్ మ్యాచ్‌లను రెండు నగరాల్లో నిర్వహించే అవకాశముంది. రెండు విడతలుగా సాగే ఈ మెగా ఈవెంట్‌కు ముంబై, బరోడాలను వేదికలుగా ఎంపిక చేసినట్టు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. తొలిదశ మ్యాచ్‌లు నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో.. రెండో దశ మ్యాచ్‌లు బరోడాలోని కోటంబి మైదానంలో డబ్ల్యూపీఎల్ మ్యాచ్‌లు ఆడించనున్నారు. జనవరి 16 నుంచి.. ఫిబ్రవరి 3న ఫైనల్ వరకూ బరోడానే వేదిక కానుందని టాక్. అయితే.. టోర్నీ ఆరంభ తేదీ, వేదికలపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మంధానకు రికార్డు ధర...మహిళల ప్రీమియర్ లీగ్ నాలుగో సీజన్ కోసం భారత క్రికెటర్లను ఫ్రాంచైజీలు భారీ ధరకు రీటైన్ చేసుకున్నాయి. విశ్వవిజేతగా అవతరించిన టీమిండియాలోని సభ్యులైన స్మృతి మంధాన , జెమీమా రోడ్రిగ్స్ రీచా ఘోష్ ల బ్యాండు వాల్యూ పెరగడమే కాదు రీటైన్ ధర కూడా కోట్లకు చేరింది. స్వదేశంలో ముగిసిన వరల్డ్ కప్‌లో చెలరేగి ఆడిన మంధానను రూ. 3.50 కోట్ల రికార్డు ధరకు ఆర్సీబీ రీటైన్ చేసుకుంది. వరల్డ్ కప్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా ఎంపికైన దీప్తి శర్మను యూపీ వారియర్స్ వదిలేసింది. డబ్ల్యూపీఎల్ నాలుగో సీజన్ వేలంలో ఫ్రాంచైజీలు రూ. 15 కోట్లు ఖర్చు చేయనున్నాయి. స్లాబ్స్ విషయానికొస్తే.. ఒక క్రికెటర్‌కు మాత్రమే రూ. 3.5 కోట్లు చెల్లించే అవకాశముంది. రెండో ప్లేయర్‌కు రూ. 2.5 కోట్లు, మూడో ప్లేయర్‌కు రూ. 1.75కోట్లు, నాలుగో బ్యాటర్‌కు రూ. 1 కోటి.. ఐదుగురు ప్లేయర్లకు రూ. 50 లక్షలు వేలం పాట పాడాల్సి ఉంటుంది. ఒక ఫ్రాంచైజీ ఐదుగురిని అట్టిపెట్టుకుంటే వాళ్ల పర్స్ నుంచి రూ. 9.75 ను తొలగిస్తారు. ఒకవేళ నలుగురిని రీటైన్ చేసుకుంటే.. రూ. 8.75 కోట్లు.. ముగ్గురికి రూ. 7.75 కోట్లు, ఇద్దరిని రీటైన్ చేసుకుంటే రూ. 6 కోట్లు కట్ చేస్తారు. ముంబై ఇండియన్స్ : నాట్ సీవర్ బ్రంట్ (రూ. 3.5 కోట్లు), హర్మన్‌ప్రీత్ కౌర్ (రూ. 2.5 కోట్లు), హేలీ మాథ్యూస్(రూ. 1.7కోట్లు), అమన్‌జోత్ కౌర్(రూ. 1.0కోట్లు), జి. కమలిని(రూ. 50 లక్షలు). ప్రస్తుతం ముంబై పర్స్‌లో 5.75 కోట్లు ఉన్నాయంతే. ఢిల్లీ క్యాపిటల్స్ : జెమీమా రోడ్రిగ్స్,(రూ. 2.2 కోట్లు) షఫాలీ వర్మ(రూ. 2.2 కోట్లు), మరిన్ కాప్(రూ. 2.2 కోట్లు), అనాబెల్ సథర్‌లాండ్(రూ. 2.2 కోట్లు), నిక్కీ ప్రసాద్ అన్‌క్యాప్డ్(రూ. 50 లక్షలు). ఢిల్లీ పర్స్‌లో రూ. 6.75 కోట్లు ఉన్నాయి. యూపీ వారియర్స్ : శ్వేతా షెరావత్ (రూ. 50 లక్షలు). పర్స్‌లో 14.5 కోట్లు ఉన్నాయి. ఆర్సీబీ : స్మృతి మంధాన(రూ. 3.5 కోట్లు), రీచా ఘోష్(రూ. 2.75కోట్లు), ఎలీసా పెర్రీ(రూ. 2 కోట్లు), శ్రేయాంక పాటిల్(రూ. 60లక్షలు)లను మాత్రమే రీటైన్ చేసుకుంది. పర్స్‌లో 6.15 కోట్లు ఉన్నాయి. గుజరాత్ జెయింట్స్ : బేత్ మూనీ(రూ. 3.5కోట్లు), అష్ గార్డ్‌నర్(రూ. 2.5కోట్లు). పర్స్‌లో రూ. 9 కోట్లు ఉన్నాయి.

# రుతురాజ్ గైక్వాడ్ అరుదైన రికార్డు



ముంబై టీమిండియా యంగ్ ప్లేయర్ రుతురాజ్ గైక్వాడ్ సూపర్ ఫామ్ లో ఉన్నాడు. ఐపీఎల్ లో అదరగొట్టిన అతడు, జాతీయ, అంతర్జాతీయ మ్యాచుల్లోనూ సత్తాచాటుతున్నాడు. పలు రికార్డులను తన పేరిట నమోదు చేసుకుంటున్నాడు. తాజాగా మరో సరికొత్త రికార్డును రుతురాజ్ సృష్టించాడు. లిస్ట్-ఏ క్రికెట్‌లో (50 ఓవర్ల ఫార్మాట్, అంతర్జాతీయ వన్డేలు సహా) అత్యధిక సగటు కలిగిన టీమిండియా ప్లేయర్ గా అతడు అవతరించాడు. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా సౌతాఫ్రికా-ఏతో జరిగిన రెండో వన్డేలో ఈ ఘనత సాధించాడు. రాజ్‌కోట్ వేదికగా సౌతాఫ్రికా తో జరిగిన రెండో వన్డేలో గైక్వాడ్ అజేయ అర్ధసెంచరీ ( 68 నాటౌట్) సాధించాడు. దీంతో రుతురాజ్ లిస్ట్-ఏ సగటు 57.80కి చేరింది. ఈ సగటుతో చతేశ్వర్ పుజారాను (57.01) అధిగమించి లిస్ట్-ఏ క్రికెట్ లో అత్యధిక సగటు కలిగిన టీమిండియా ప్లేయర్ గా గైక్వాడ్ అవతరించాడు. అలానే ఓవరాల్ గా లిస్ట్-ఏ క్రికెట్‌లో అత్యధిక సగటు కలిగిన ప్లేయర్ల జాబితాలో రుతురాజ్ కంటే ముందు కేవలం ఒక ఆటగాడు మాత్రమే ఉన్నాడు. ఆస్ట్రేలియా వైట్ బాల్ దిగ్గజం మైఖేల్ బెవాన్ (57.86) రుతురాజ్ కంటే ముందున్నాడు. ఇప్పటివరకూ రుతురాజ్ కెరీర్‌లో 85 లిస్ట్-ఏ ఇన్నింగ్స్‌లు ఆడగా.. 17 శతకాలు, 18 అర్ధ శతకాల సాయంతో 4,509 పరుగులు చేశాడు. ఈ ఫార్మాట్‌లో అతని అత్యధిక స్కోర్ 220లిగా ఉంది.

# ఆర్ఆర్ హెడ్ కోచ్‌గా సంగక్కర



ముంబై,నవంబర్ 17 ఐపీఎల్ 2026కు ముందు రాజస్థాన్ రాయల్స్ తమ కోచింగ్ స్టాఫ్‌లో కీలక మార్పులు చేసింది. ఆర్ఆర్ హెడ్ కోచ్‌గా శ్రీలంక క్రికెట్ దిగ్గజం కుమార సంగక్కరను రాజస్థాన్ నియమించింది. దీంతో ప్రస్తుతం ఉన్న రాహుల్ ద్రవిడ్ స్థానాన్ని సంగక్కర భర్తీ చేయనున్నాడు. హెడ్ కోచ్‌తో పాటు రాజస్థాన్ రాయల్స్ డైరెక్టర్ ఆఫ్ క్రికెట్‌గా కూడా బాధ్యతలు చేపట్టనున్నాడు. సంగక్కర ఇదే ఫ్రాంచైజీకి 2021 నుంచి 2024 వరకు ఈ పదవుల్లోనే కొనసాగాడు. 2021లో రాజస్థాన్‌లో చేరిన సంగక్కర డైరెక్టర్ ఆఫ్ క్రికెట్‌గా కెరీర్ ప్రారంభించి కోచ్‌గా నియమితుడయ్యాడు. అతడి గైడెన్స్‌లో రాజస్థాన్ జట్టు నాలుగు సార్లు ప్లే ఆఫ్స్ వరకు వెళ్లింది. అయితే ఐపీఎల్-2025 సీజన్‌కు ముందు రాహుల్ ద్రవిడ్ రాకతో సంగాను రాజస్థాన్ పక్కన పెట్టింది. ఇప్పుడు ద్రవిడ్ తన పదవి నుంచి వైదొలగడంతో సంగక్కర మళ్లీ రీ ఎంట్రీ ఇచ్చాడు. ఈ విషయాన్ని ఆర్ఆర్ యాజమాన్యం సోషల్ మీడియా వేదికగా ధ్రువీకరించింది. ఈ సందర్భంగా రాజస్తాన్ రాయల్స్‌కు రెండో ఐపీఎల్ టైటిల్‌ను అందించేందుకు అన్ని విధాల ప్రయత్నిస్తాను సంగక్కర పేర్కొన్నాడు.

# సౌతాఫ్రికా వన్డే సిరీస్‌కు భారత జట్టు ఇదే!

## -హార్దిక్ రీ-ఎంట్రీ, అయ్యర్ ప్లేస్‌లో ఎవరు?

ముంబై, భారత్ వర్సెస్ సౌతాఫ్రికా మధ్య వన్డే సిరీస్ మొదలవ్వడానికి ఇంకో రెండు వారాల కన్నా తక్కువ సమయమే మిగిలి ఉంది.



ఈ నేపథ్యంలో బీసీసీఐ త్వరలోనే వన్డే, టీ20 జట్లను ప్రకటించే అవకాశం ఉంది. ఈ సిరీస్ ద్వారా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ చాలా కాలం తర్వాత సొంత గడ్డపై వన్డేలు ఆడబోతుండటంతో అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ఆస్ట్రేలియా టూర్‌లో గాయపడిన శ్రేయస్ అయ్యర్ ఈ సిరీస్‌కు అందుబాటులో ఉండకపోవచ్చు. ఆయన స్థానంలో ఎవరు వస్తారు, అలాగే స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా, వికెట్ కీపర్ రిషబ్ పంత్ తిరిగి జట్టులోకి వస్తారా అనే అంశాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. చాలా రోజుల తర్వాత హార్దిక్ పాండ్యా, రిషబ్ పంత్ వంటి కీలక ఆటగాళ్లు జట్టులోకి తిరిగి వచ్చే అవకాశం ఉంది. గాయం కారణంగా ఆస్ట్రేలియా పర్యటనకు దూరమైన హార్దిక్ పాండ్యా ఇప్పుడు పూర్తిగా కోలుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. కాబట్టి సౌతాఫ్రికా సిరీస్‌లో వన్డే, టీ20 ఫార్మాట్‌లలో ఆయన తిరిగి జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. ఇంగ్లాండ్ టూర్‌లో గాయపడి, టెస్ట్ క్రికెట్‌లోకి రీ-ఎంట్రీ ఇచ్చిన రిషబ్ పంత్.. వన్డే జట్టులో కూడా చోటు దక్కించుకోవచ్చు. భారత వన్డే జట్టులో ఇన్నింగ్స్‌ను రోహిత్ శర్మ, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ప్రారంభిస్తారు. గిల్ సౌతాఫ్రికా టెస్టుకు గాయపడ్డా, వన్డే సిరీస్‌కు అందుబాటులో ఉండే అవకాశం ఉంది. విరాట్ కోహ్లీ మూడో స్థానంలో ఆడతారు. నాలుగో స్థానంలో ఆడే శ్రేయస్ అయ్యర్ గాయం కారణంగా దూరమవ్వడంతో ఆయన స్థానంలో ఎవరు వస్తారనేది ఆసక్తికరం. నాలుగో స్థానానికి వికెట్ కీపర్ రిషబ్ పంత్ మంచి ఎంపికగా మారే అవకాశం ఉందిజస్ప్రీత్ బుమ్రా సౌతాఫ్రికా టెస్ట్ సిరీస్‌లో ఆడుతున్నందున, ఆయన వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ కోసం వన్డే సిరీస్‌కు విశ్రాంతి తీసుకుని టీ20 సిరీస్‌లో తిరిగి వచ్చే అవకాశం ఉంది. సౌతాఫ్రికాపై భారత్ సంభావ్య వన్డే జట్టు..బ్యాట్స్‌మెన్: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, యశస్వి జైస్వాల్. వికెట్ కీపర్లు: రిషబ్ పంత్, కేఎల్ రాహుల్, ధ్రువ్ జురెల్. ఆల్‌రౌండర్లు: హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్. బౌలర్లు: కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, మహ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిధ్ కృష్ణ. భారత్ %జం% సౌతాఫ్రికా వన్డే సిరీస్ షెడ్యూల్..భారత్, సౌతాఫ్రికా జట్ల మధ్య జరగనున్న వన్డే సిరీస్ నవంబర్ 30న ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లోని మొదటి వన్డే నవంబర్ 30న మధ్యాహ్నం 1:30 గంటలకు రాంచీలో జరగనుంది. ఆ తర్వాత రెండో వన్డే మ్యాచ్ డిసెంబర్ 3న అదే సమయానికి అంటే మధ్యాహ్నం 1:30 గంటలకు రాయ్‌పూర్ వేదికగా జరుగుతుంది. ఇక సిరీస్‌లో చివరిదైన మూడో వన్డే డిసెంబర్ 6న మధ్యాహ్నం 1:30 గంటలకు విశాఖపట్నంలో జరగనుంది. మూడు మ్యాచ్‌లూ మధ్యాహ్నం 1:30 గంటలకే మొదలవుతాయి.

# అల్లు అర్జున్ ఫోన్ వాల్‌పేపర్ గమనించారా..?

## -ఆ రూల్‌నే ఫాలో అవుతామంటున్న ఫ్యాన్స్....

హైదరాబాద్ టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ ప్రస్తుతం కోలీవుడ్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో సినిమా చేస్తున్నాడని తెలిసిందే. %ూూ22ఇూూ%6 (వర్కింగ్ టైటిల్) ప్రాజెక్ట్‌గా వస్తున్న ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. బాలీవుడ్ భామ దీపికా పదుకొనే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుంది. అల్లు అర్జున్‌కు సంబంధించిన ఓ విషయం ఇప్పుడు టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. అల్లు అర్జున్ వ్యక్తిగత జిమ్ ట్రైనర్ లియోర్డ్ స్టీవెన్స్ ఇన్‌స్టాగ్రామ్‌లో చిన్న వర్కవుట్ క్లిప్‌ను పోస్ట్ చేశాడు. ఈ వీడియోలో ట్రెడ్ మిల్‌పై ఉన్న అల్లు అర్జున్ ఫోన్ వాల్‌పేపర్ అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. ఈ క్లిప్ ఆదివారం ఉదయం 10:18 గంటల(నవంబర్ 16, 2025)కు క్లిక్‌మనిపించింది కాగా టైం కింద 2026 మార్చి 27 కూడా ఉంది. వాల్‌పేపర్‌పై నో స్నాక్ నో షుగర్ నో సోడా అనే మూడు సింపుల్ లైన్స్ ఉన్నాయి. ఇక లైన్స్ ఈ లైన్స్ చదివిన అభిమానులు అల్లు అర్జున్ 2026 మార్చి 27 వరకు నో స్నాక్ నో షుగర్ నో సోడా నిబంధనను ఫాలో అవుతాడని క్లారిటీకి వచ్చేస్తున్నారు. అల్లు అర్జున్ క్రమశిక్షణ, ఖచ్చితత్వానికి ఇంప్రెస్ అయిన అభిమానులు తాము కూడా అదే రూల్‌ను ఫాలో అవుతామని చెబుతున్నారు. అట్లీతో బన్నీ చేయబోయే సినిమా 2027లో పూర్తవుతుందని హింట్ ఇచ్చిన మేకర్స్ ఎప్పటివరకు అనేది మాత్రం స్పష్టత ఇవ్వలేదు. సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి సాయి అభ్యాంకర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.




# ‘హీరామండి 2’లో తమన్నా -కాజల్

-భన్సాలీ సీక్వెల్ పై భారీ చర్చ!

హైదరాబాద్ సంజయ్ లీలా భన్సాలీ రూపొందించిన నెట్‌ఫ్లిక్స్ సిరీస్ ‘హీరామండి: ది డైమండ్ బజార్’ తొలి సీజన్ ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. మనీషా కోయిరాలా, సోనాక్షి సిన్హా, అదితి రావు హైదరి, రిచా చద్దా, షర్మిన్ సెగల్ తదితర నటీమణులందరినీ భన్సాలీ తన ప్రత్యేక మేకింగ్‌లో అద్భుతంగా చూపించాడని ప్రేక్షకులు, విమర్శకులు ప్రశంసించారు. విడుదలకు ముందు కథ పాత కాలానికి చెందినదన్న కారణంగా సందేహాలు వ్యక్తమైనప్పటికీ, రిలీజ్ తర్వాత ప్రేక్షకుల ప్రేమ ఆ సందేహాలన్నింటినీ పక్కన పెట్టించింది. ఇక ఇప్పుడు సీక్వెల్ కి గ్రీన్ సిగ్నల్ లభించింది. సిరీస్ రైటర్ విభు పూరి తాజాగా ఇచ్చిన సమాచారం ప్రకారం, ‘హీరామండి 2’ స్క్రిప్ట్ దశలో ఉంది మరియు త్వరలోనే సెట్స్ పైకి వెళ్లనుంది. తొలి సీజన్‌లోని ప్రధాన పాత్రలే కొనసాగనున్నాయి. అయితే వీటితో పాటు వలు కొత్త పాత్రలు కూడా జోడించనున్నారట. బాలీవుడ్ వర్గాల్లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం, కొత్త పాత్రల్లో రెండు కీలక రోల్స్ కోసం తమన్నా భాటియా, కాజల్ అగర్వాల్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి ప్రధాన కారణం.. సౌత్ మార్కెట్‌లో ‘హీరామండి’ మరింతగా కనెక్ట్ కావడం, ఈ ఇద్దరు నటీమణులు పాన్-ఇండియాలో గుర్తింపు తెచ్చుకోవడం, తొలి సీజన్‌లో నటించిన నటీమణుల వయస్సు, ఇమేజ్‌కి ఇవి సరిపోవడం. తమన్నా (వయసు 35ం), కాజల్ (40ం) స్టార్ హీరోయిన్స్‌గానూ, ఐటమ్ నంబర్లలోనూ, హై వాల్యూ ప్రాజెక్ట్స్‌లోనూ సత్తా చాటిన నటీమణులే. గత కొన్నేళ్లలో వీరి సినిమాల సంఖ్య తగ్గినా, ఇలాంటి ప్రతిష్టాత్మక ఓటీటీ ప్రాజెక్టులు కెరీర్‌లో మళ్లీ కొత్త బాటలు తీసుకువెళ్లే అవకాశముందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. సౌత్‌లో బలమైన ఫాలోయింగ్ ఉండటం, ప్యాన్-ఇండియా ఆకర్షణ కలగడం వల్ల ఈ ఇద్దరూ భన్సాలీ కథలో సరిగ్గా సరిపోతారనే టాక్ ఫిల్మ్ సర్కిల్స్‌లో నడుస్తోంది. అయితే అధికారిక ప్రకటన మాత్రం త్వరలోనే రానుంది. ఒకవేళ ఈ కాంబినేషన్ ఫైనల్ అయితే, ‘హీరామండి 2’లో తమన్నా%-%కాజల్ స్క్రీన్ ప్రెజెన్స్ మరో లెవెల్‌లో ఉండనుంది.



# శివ వైబ్స్ రీక్రియేట్ చేస్తున్న నాగార్జున..



హైదరాబాద్ అక్కినేని నాగార్జున నటించిన ఐకానిక్ మూవీ శివ ఇటీవలే గ్రాండ్‌గా రీరిలీజ్ అయిన విషయం తెలిసిందే. రీరిలీజ్‌లో సూపర్ రెస్పాన్స్ రాబట్టుకుంది శివ. ఇక మరోసారి శివ సినిమా నాటి వైబ్స్ క్రియేట్ చేస్తున్నాడు నాగార్జున. చైన్ బ్రాస్‌లెట్‌ను అరచేతిలో మడిచి పట్టుకున్న నాగార్జున బ్లాక్ డ్రెస్‌కు మ్యాచ్ అయ్యే గాగుల్స్‌తో స్టైలిష్‌గా రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌పై కూర్చొని కెమెరాకు ఫోజులిచ్చాడు.‘1989 నాటి కాలం నుండి 2025 వరకు%ొ%అతడి తేజస్సు సున్నితంగా గాలిలా ప్రయాణిస్తుంది%ొ% అయినప్పటికీ అతడి చరిష్మా శాశ్వతమైనది.. సొగసైనది..మరపురానిది..’ అనే క్యాప్షన్‌తో పోస్ట్ చేసిన తాజా స్టిల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఆరు పదుల వయస్సు దాటినా కుర్ర హీరోలకు ఏ మాత్రం తగ్గేదేలే అంటూ తాజా స్టిల్స్‌తో చెప్పకనే చెప్పేస్తున్నాడు నాగార్జున. ఈ ఏడాది కుబేర, కూలీ సినిమాలతో సూపర్ హిట్స్ అందుకున్నాడు టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగార్జున. నాగార్జున ప్రస్తుతం కెరీర్‌లో ల్యాండ్ మార్క్ సినిమాగా నిలిచిపోయే 100వ ప్రాజెక్ట్‌పై వర్క్ చేస్తున్నాడు. ఈ చిత్రాన్ని తమిళ దర్శకుడు రా కార్తీక్ డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ మూవీని నాగార్జున 2026 మే నెలలో సమ్మర్ కానుకగా అభిమానుల ముందుకు తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నట్టు ఇప్పటికే వార్తలు రాగా.. నాగార్జున టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

# భీమ్లానాయక్ భామతో బాలకృష్ణ స్టెప్పులు..




## - అఖండ 2 నుంచి జాజికాయ సాంగ్ ఆన్ ది వే...

హైదరాబాద్ టాలీవుడ్ హిట్ కాంబినేషన్స్‌లో టాప్‌లో ఉంటారు బాలకృష్ణ బోయపాటి శీను . ఈ ఇద్దరి కలయికలో వస్తోన్న సీక్వెల్ ప్రాజెక్ట్ అఖండ 2 . తెలుగుతోపాటు పాన్ ఇండియా ప్రేక్షకులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న ఈ చిత్రం డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఎస్ థమన్ అండ్ బాలయ్య టీం మ్యూజికల్ ప్రమోషన్స్ షురూ చేసింది. తాజాగా మేకర్స్ అఖండ 2 సెకండ్ సింగిల్ జాజికాయ జాజికాయను నవంబర్ 18న లాంచ్ చేస్తున్నట్టు ప్రకటించారు. వైజాగ్‌లోని జగదాంబ థియేటర్‌లో సాయంత్రం 5 గంటల నుంచి సాంగ్ లాంచ్ ఈవెంట్ జరుగనుంది. ఈ పాటలో భీమ్లానాయక్ ఫేం సంయుక్తామీనన్ బాలకృష్ణతో కలిసి డ్యాన్స్ చేయనుంది. ఈ పాట సినిమాకే హైలెట్‌గా నిలిచిపోయేలా కలర్‌ఫుల్‌గా ఉండబోతున్నట్టు సాంగ్ లుక్ పోస్టర్ క్లారిటీ ఇచ్చేస్తుంది. ఇప్పటికే లాంచ్ చేసిన అఖండ 2 టీజర్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. ఇక సీక్వెల్‌లో ఫస్ట్ పార్టుకు మించిన స్కోర్ గూస్ బంప్స్ తెప్పించేలా ఉండబోతుందని ఇప్పటివరకు థమన్ షేర్ చేసిన అప్‌డేట్స్ చెబుతున్నాయి. అఖండ 2ను 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

# ఐబొమ్మ రవిపై యాక్టర్ శివాజీ ఇంట్రెస్టింగ్ కామెంట్స్



హైదరాబాద్ తెలుగు సినీ పరిశ్రమకు తీవ్ర నష్టాన్ని కలిగించిన పైరసీ వెబ్‌సైట్‌లు ఐబొమ్మ , బప్పం టీవీ లను సైబర్ క్రైమ్ పోలీసులు అధికారికంగా మూసివేయించారని తెలిసిందే. ఈ వెబ్‌సైట్‌ల నిర్వాహకుడు ఇమ్మడి రవిని శనివారం అరెస్టు చేసిన పోలీసులు అతనితోనే ఆయా వెబ్‌సైట్‌ల కార్యకలాపాలను పూర్తిగా నిలిపివేయించినట్లు సమాచారం. కాగా దండోరా సినిమా టీజర్ లాంచ్ ఈవెంట్‌లో యాక్టర్ శివాజీ ఐబొమ్మ రవిపై ఆసక్తికర కామెంట్స్ చేశాడు. వాడికేదో బాధ.. మొత్తానికి వాడిని పట్టేశారు. కానీ ఆ అబ్బాయి మంచి హ్యాకర్ అని విన్నాను. ఆ అబ్బాయిని మంచి పని కోసం వాడుకోవాలని కోరుకుంటున్నా. అతడు కనీసం ఇక నుంచి మారి దేశానికి ఉపయోగపడే మనిషిగా తయారైతే బాగుంటుందన్నాడు శివాజీ. టాలెంట్ ఎవడి సొత్తు కాదండి. అతను నిరూపించాడు. చేసింది చాలా దుర్మార్గమైన పని అయినా సరే.. అతని టాలెంట్ గురించి వింటుంటే.. నిజంగా వాడు ఒక దేశానికి పనికొస్తాడు కదా.. ఈ మనిషిని ఎక్కడన్నా సెక్యూరిటీ సిస్టమ్‌లో అతని వినియోగించుకోవచ్చు కదా అని నాకు అనిపించింది. కానీ తెలిసీ తెలియని వయస్సు. ఖచ్చితంగా ఏదో ఒక డబ్బు లేని తనం. ఇవన్నీ వెంటబడి అతడి మైండ్‌లో ఇలాంటి ఒక ఆలోచన వచ్చి చాలా మందిని ఇబ్బంది పెట్టాడు. అతనికి తెలియదు చాలా మందికి ఉపయోగపడుతున్నాననుకున్నాడు కానీ. మనకంటూ ఒక రాజ్యాంగం ఉంది.. దానికి లోబడి అందరం బతకాలి కాబట్టి.. ఇకనుంచైనా అతడు మారాలని కోరుకుంటున్నానన్నాడు శివాజీ. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. కాగా ఇమ్మిడి రవి నుంచి వెబ్ లాగిన్‌లు, సర్వర్ వివరాలను సేకరించి, అతడి సమక్షంలోనే ఆ పైరసీ వేదికలను శాశ్వతంగా క్లోజ్ చేయించినట్లు తెలుస్తుంది. ప్రస్తుతం నిందితుడు ఇమ్మడి రవి నుంచి స్వాధీనం చేసుకున్న వందల సంఖ్యలో ఉన్న హార్డ్ డిస్క్‌లను పోలీసులు క్షుణ్ణంగా విశ్లేషిస్తున్నారు. అలాగే, అతని బ్యాంక్ ఖాతాల ఆర్థిక లావాదేవీల వివరాలను పరిశీలిస్తున్నారు. ఈ పైరసీ సామ్రాజ్యం వెనుక ఉన్న వ్యక్తులు, ఆర్థిక వనరులపై లోతుగా దర్యాప్తు చేసేందుకు పోలీసులు సన్నద్ధమవుతున్నారు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,** Email:Mana vaartha tg. Daily@gmail.com